


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

గ్రేటర్ హైదరాబాద్

సోమవారం 2 మార్చి 2026 పేజీలు 10


## కళాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తాం

● ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ● ఘనంగా భక్త రామదాసు 393వ జయంతి మహోత్సవాలు



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 1 : కళలు కళారూపాలు తెలంగాణ ఆత్మ గౌరవమని, ప్రతి గ్రామంలోనూ ఏదొక కళ కనిపిస్తుందని, అది తెలంగాణ ప్రత్యేకత అని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. దేవాలయాలు, పర్యాటకం, సాంస్కృతిక రంగాలు మిళితం చేసి తెలంగాణ అభివృద్ధికి దోహదపడేలా ఒక విధానం రూపొందించి ముందుకొస్తే తెలంగాణ సంగీత నాటక అకాడమికి ఇంకా నిధులు పెంచి ప్రోత్సహిస్తామని ఆయన అన్నారు. తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం ఎల్. బి. ఇండోర్ స్టేడియంలో వాగ్గేయకారులు భక్త రామదాసు 393వ జయంతి మహోత్సవాలు ఘనంగా జరిగాయి. తెలుగు సినిమా సంగీత దర్శకుడు సాలూరు కోటి జ్యోతి ప్రకాశనం చేసి ఈ ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తెలంగాణకు చెందిన మహా వాగ్గేయకారుడు భక్త రామదాసు అని, శ్రీరాముడు భక్తుడిగా విశేష ఖ్యాతి గడించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కళల వ్యాప్తికి కళాకారుల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కట్టుబడి ఉందన్నారు. సమాజంలో నెలకొన్న సమస్యల పరిష్కార దిశగా కళాకారులు చైతన్యం తీసుకొచ్చే విధంగా తమ కళారూపాలతో కృషి చేయాలని కోరారు. తెలంగాణలో ప్రాచీన దేవాలయాల్లో కళారూపాలు విరజిల్లేలా పర్యాటక ప్రాంతాల్లో కళాకారులతో ప్రత్యేక ప్రదర్శనలు

మిగతా 2లో

## కూకట్‌పల్లి ట్రాఫిక్ నరకం

**పోలీసుల పోరాటం వృథా..**

**జీహెచ్‌ఎంసీ అధికారుల తీరుపై ప్రజలు ఆగ్రహం**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ నగరంలోని కూకట్‌పల్లి వై-జంక్షన్ నుంచి కేపీహెచ్‌బీ కాలనీ వరకు వెళ్లే ప్రధాన రహదారి ప్రస్తుతం ఒక 'మృత్యుపాశం'లా మారింది. లక్షలాది మంది ప్రయాణించే ఈ జాతీయ రహదారిపై అడుగు ముందుకు పడాలంటే గంటల సమయం పడుతోంది. అయితే, ఈ ట్రాఫిక్ పద్మవ్యూహాన్ని ఛేదించడానికి ట్రాఫిక్ పోలీసులు ప్రాణాలకు తెగించి పోరాడుతుంటే, క్షేత్రస్థాయిలో ఆక్రమణలను తొలగించాల్సిన జీహెచ్‌ఎంసీ అధికారులు మాత్రం ఏసీ గదులకే పరిమితమవ్వడంపై సర్వత్రా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ట్రాఫిక్ పోలీసులు చుట్టూ విపరీతమైన పొగ, దుమ్ము, ఎండను కూడా లెక్కచేయకుండా కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీసులు రోడ్డుపైనే ఉండి వాహనాలను క్రమబద్ధీకరిస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న వ్యాపారులపై కొరడా ఝులిపిస్తూ, ప్రతిరోజూ వందల సంఖ్యలో చలాన్లు విధిస్తున్నారు. ట్రాఫిక్ క్లియర్ చేసేందుకు వారు పడుతున్న శ్రమను చూసి వాహనదారులు సైతం ప్రశంసిస్తున్నారు. పోలీసుల ప్రయత్నం 'వంద శాతం' ఉన్నా, వ్యవస్థలోని లోపం వారి శ్రమను

మిగతా 2లో

## బాబా సాహెబ్, జగ్జీవన్ రామ్‌ల విగ్రహాల ఏర్పాటు

**ఎమ్మెల్యే పద్మారావు**



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలు నిరంతరం అనుసరణీయాలని, అందుకే ఆ మహనీయుని నిలువెత్తు విగ్రహంతో పాటు బాబు జగ్జీవన్ రామ్ నిలువెత్తు విగ్రహాన్ని సీతాఫలమండి కూడలిలో తన స్వంత ఖర్చుతో ఏర్పాటుచేయనున్న సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ తెలిపారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఏర్పాటు పనులను, కూడలిని సుందరీకరించే పనులను పద్మారావు గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్ని తరాలు మారినా ప్రజల్లో చైతన్యం తెచ్చి పీడితులకు సమాన అవకాశాలు కలిగేలా అంబేద్కర్, జగ్జీవన్ రామ్ లు కృషి చేశారని తెలిపారు. అందమైన కూడలిగా సీతాఫలమండి రూపుదిద్దుకోనుందని ఆయన తెలిపారు. సీతాఫలమండి ఎస్సీ, ఎస్టీ సంఘాల నేతలతో పాటు బీఆర్ఎస్ నేతలు అధికారులు పాల్గొన్నారు.

## చెరువుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**నేటి నుండి నాయనమ్మ కుంట చెరువు ప్రజలకు అందుబాటులోకి : ఎమ్మెల్యే గాంధీ**



మియాపూర్,మేజర్ న్యూస్ : చెరువుల సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని లక్ష్మీ నగర్ కాలనీలో గల నాయనమ్మ కుంట చెరువు సుందరీకరణ, పునరుద్ధరణ పనులు పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మల్లిగవాడ్, HDFC బ్యాంకు ప్రతినిధులతో

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
సోమవారం
2 మార్చి 2026

# స్వాగత కమాన్ ప్రారంభించిన కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : జాంపేట్ సర్కిల్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్‌లో ఏర్పాటు చేసిన స్వాగత కమాన్ ను ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. స్థానిక ఎన్టీఆర్ నగర్ సంక్షేమ సంఘం ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ నగర్ సంక్షేమ సంఘం ఏర్పాటును అభినందించారు. ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎన్టీఆర్ సంక్షేమ సంఘం సభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ని ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ఏనుగు శ్రీనివాసరెడ్డి, ఇంద్రజిత్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రెడ్డిపల్లి సుధాకర్, నాగార్జున, మోహన్ చౌదరి, ప్రవీణ్ చారి, ఎన్టీఆర్ సంక్షేమ సంఘం సభ్యులు, స్థానిక డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కళాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తాం





**మొదటి పేజి తరువాయి :** ఏర్పాటు చేసేలా తెలంగాణ సంగీత నాటక అకాడమి కృషి చేస్తున్నదని అభినందించారు. డాక్టర్ పుంజాల అలేఖ్య నాయకత్వంలో తెలంగాణ కళా వికాసం జరుగుతున్నదని, ప్రభుత్వం నుంచి అన్ని విధాలుగా సహకారం అందిస్తామని మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణ సంగీత నాటక అకాడమి అధ్యక్షురాలు డాక్టర్ అలేఖ్య పుంజాల మాట్లాడుతూ.. గత రెండు నెలలుగా కృషి చేసి తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి రెండు వేల మందికి పైగా కళాకారులను సమీకరించి రామదాసు ఉత్సవాలను నిర్వహించినట్లు తెలిపారు. గత ఏడాది సంగీత కళాకారులతో నిర్వహించామని, ఈసారి సంగీతంతో పాటు నాట్య కళాకారులను కూడా భాగస్వాములను చేసినట్లు తెలిపారు. సంగీతం, నృత్యం, నాటక వైవిధ్య కార్యక్రమాలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తూ ఎందరో కళాకారులను ప్రోత్సహిస్తున్నట్లు డాక్టర్ అలేఖ్య పుంజాల వివరించారు. కార్యక్రమంలో పద్మశ్రీ డాక్టర్ యెల్లా వెంకటేశ్వరరావు, కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీతలు రాఘవాచారి, కళాకృష్ణ, హరిప్రియ, శేషులత, కమల, శ్వేతా ప్రసాద్, అయ్యగారి శ్రీదేవి, రోహిణి కందాల, మంథా శ్రీనివాస్, డాక్టర్ శ్రీకాంత్, ఆర్. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి రాత్రి ఏడు గంటల వరకు సాగిన ఈ కార్యక్రమంలో రెండు వేదికలు ఏర్పాటు చేసి రెండు వేల మందికి పైగా కళాకారులకు ప్రదర్శనలు ప్రదర్శించడం విశేషం. ఒక వేదికపై సంగీత కచేరీలు, మరో వేదికపై నృత్య ప్రదర్శనలు కనుల పండువగా జరిగాయి. మురళీకృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరించగా ఆర్. వినోద్ కుమార్ సమన్వయం చేశారు

# దేవరుప్పుల అంజన్నకు ఘనంగా జన్మదిన వేడుకలు

## అంబర్‌పేట్ సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ నుండి బర్త్ డే విషెస్



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : అంబర్పేట్ సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో దేవరుప్పుల ఆంజనేయులు పుట్టినరోజును మిత్రులందరు కలిసి తన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్రులందరు కలిసి శాలువా తో సన్మానం చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అలైబాలై తీసుకుంటూ మిఠాయిలు పంచుకున్నారు . అనంతరం దేవరుప్పల అంజన్న మాట్లాడుతూ.. తన పుట్టినరోజును గుర్తుపెట్టుకుని కుటుంబ సభ్యుల మధ్య జరిపినందుకు ఆనందం వ్యక్తం చేశారు. పుట్టినరోజుకు హాజరై తనకు శుభాకాంక్షలు తెలిపిన మిత్రులందరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి దేవరుప్పల బాలకృష్ణ , దేవరుప్పుల విజయ్ కుమార్, గడ్డమీద సత్యనారాయణ, పూజారి సోమయ్య, దేవేందర్, ఉప్పు శేఖర్, పయ్యావుల సత్తయ్య, కుటుంబ సభ్యులు ధర్మపత్ని మరియు మనవడు మాన్విత్ మనవరాలు హర్షిని తదితరులు పాల్గొన్నారు.



# మాజీ కార్పొరేటర్‌కు ఘనంగా సన్మానం



కొంపల్లి మేజర్ న్యూస్ : ఓల్డ్ బోయిన్పల్లి 262వ డివిజన్ పరిధిలోని శ్రీ సాయి కృష్ణ కాలనీలో ఉన్న ఎం.ఎస్. అపార్ట్‌మెంట్స్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు శైలేష్ జరీవాల శాలువాతో సన్మానించి, గత 15 సంవత్సరాలుగా అందించిన సేవలు అద్భుతమని ప్రశంసిస్తూ ధన్యవాదాలు తెలిపారు. ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన కృషిని సభ్యులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు శైలేష్ జరీవాల, సెక్రటరీ ప్రకాష్ చొరాడియా, నందు లాల్ చొరాడియా, ఎం. సుధారావు, విమల్ మతే, ఎన్. రవీందర్ గౌడ్, లక్ష్మణ్, బాలాజీ, మనోజ్ కాటేర్, మహేందర్ బేడ్, ధర్మేందర్ బేడ్ తదితరులు పాల్గొన్నారు.

# మడ అడవుల పునరుద్ధరణకు మద్దతుగా సంగీత ప్రదర్శన



హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : మడ అడవుల పునరుద్ధరణకు మద్దతుగా వాటి ప్రాముఖ్యతను చాటి చెప్పేలా సిగ్నేచర్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ తన వినూత్న కన్సర్ట్ సిరీస్ 'రూట్ ఫర్ మాంగ్రోవ్స్'ను ట్రైబ్‌వైబ్ ఎంటర్టైన్మెంట్ ద్వారా హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో విశాల్, శేఖర్‌ల అద్భుతమైన ప్రదర్శన నిర్వహిం చిందని దయాజియో ఇండియా మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్, పోర్ట్‌ఫోలియో హెడ్ ఆనందిత దత్తా ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ట్రైబ్‌వైబ్ ఎంటర్టైన్మెంట్ ఫౌండర్, సీఈఓ శోభన్ షా తోకలసి ఆయన మాట్లాడుతూ దేశంలోని మాంగ్రోవ్(మడ అడవుల) పునరుద్ధరణకు మద్దతుగా ప్రత్యక్ష సంగీతాన్ని పర్యావరణ పరిరక్షణ చర్యలతో అనుసంధానించేలా మూడు నగరాలు జైపుర్, గుర్‌గావ్, హైదరాబాద్‌లలో సాంస్కృతిక యాత్ర కచేరి ముగిసిందన్నారు. విశాల్, శేఖర్ మాట్లాడుతూ మడ అడవులు భారత్‌కి అత్యంత శక్తివంతమైన సహజ రక్షణ కవచాలని అన్నారు. ఇవి తీర ప్రాంత నగరాల ప్రజలను కాపాడటంతో పాటు, కార్బన్‌ను పీల్చుకుని వాతావరణాన్ని శుద్ధి చేసి, లక్షలాది ప్రాణాలను కాపాడుతాయని అన్నారు. ఈ ఉద్యమంలో భాగం కావడం తమకు గర్వంగా ఉందని చెప్పారు.

# కూకట్‌పల్లి ట్రాఫిక్ నరకం

**మొదటి పేజి తరువాయి :**

బూడిదలో పోసిన పన్నీరు చేస్తోంది.

**జీహెచ్ఎంసీ నిర్లక్ష్యం:** ఇది పరిపాలనా వైఫల్యమా లేక కుమ్మక్కా? ట్రాఫిక్ పోలీసుల పని కేవలం ట్రాఫిక్‌ను నియంత్రించడం మాత్రమే. కానీ, రోడ్డుపై వెలుస్తున్న అక్రమ వ్యాపారాలను, ఫుట్‌పాత్ ఆక్రమణలను శాశ్వతంగా తొలగించాల్సిన బాధ్యత పూర్తిగా జీహెచ్ఎంసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంపై ఉంది. పోలీసులు వ్యాపారులను పక్కకు పంపిన మరుక్షణమే, వారు మళ్లీ రోడ్డును ఆక్రమిస్తున్నారంటే అది మున్సిపల్ అధికారుల వైఫల్యం కాదా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవడంలో, వారిని వేరే చోటుకు తరలించడంలో జీహెచ్ఎంసీ అధికారులు చూపుతున్న ఉదాసీనత వెనుక 'అంతర్గత ఒప్పందాలు' ఉన్నాయా? అనే అనుమానాలు బలపడుతున్నాయి.

**ప్రజల ఆగ్రహం – అధికారుల మౌనం ...**

"మేము ట్యాక్సులు కట్టేది ట్రాఫిక్‌లో గంటల తరబడి ఏడ్వడానికా?" అని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కూరగాయల బండ్లు, పండ్ల దుకాణాలతో జాతీయ రహదారిని 'సంత'గా మార్చినా జీహెచ్ఎంసీకి కనబడకపోవడం విడ్డూరంగా ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, పోలీసుల కష్టానికి తోడుగా ఉండి, రహదారిని ఆక్రమణల నుంచి విముక్తి చేయకపోతే.. ప్రజల నిరసన సెగ తగిలే రోజులు దగ్గరలోనే ఉన్నాయి.

# చెరువుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత




**మొదటి పేజి తరువాయి :** కలిసి చెరువును ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఎణఖీజ బ్యాంక్ CSR నిధులతో మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ చెరువు పునరుద్ధరణ పనులు పర్యావరణ పరిరక్షణకు ఆదర్శంగా నిలిచాయని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. చెరువులను సంరక్షించడం ద్వారా భూగర్భ జలాలు పెరగడమే కాకుండా జీవ వైవిధ్యం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అన్ని చెరువులను దశలవారీగా అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం తన లక్ష్యమని తెలిపారు. చెరువుల సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ప్రజలు కూడా చెరువులను కాపాడడంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎణఖీజ బ్యాంక్ ప్రతినిధులు, ఐటీ సంస్థల ప్రతినిధులు, నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మానవతా దృక్పథంతో ఆస్పత్రులు పని చేయాలి

● వైద్యవృత్తి అన్ని రంగాల్లోకెల్లా పవిత్రమైంది ● హస్తినాపురంలో ఆదిత్య హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి





కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : వృత్తి ఎంతో పవిత్రమైనదని, మానవతా దృక్పథంతో ఆస్పత్రులు పని చేయాలని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డిలు అన్నారు ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ జెడ్పి రోడ్డు టీచర్స్ కాలనీలో గైనకాలజిస్ట్ డాక్టర్ ఈగా శ్రీలత, డాక్టర్ ఈగా చంద్ర లు నూతనంగా ఏర్పాటుచేసిన గ్రూప్ ఆఫ్ శ్రీలత చంద్ర హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఆదిత్య హాస్పిటల్ ని బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై గైనకాలజిస్ట్ డాక్టర్ ఈగా శ్రీలత , డాక్టర్ ఈగా చంద్రలతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నగరంలోని ఎల్బీనగర్ ప్రాంత వాసులకు అత్యున్నత స్థాయి వైద్య చికిత్సలు అందించేందుకు అంతర్జాతీయ స్థాయిలో ఆధునిక పరికరాలతో హాస్పిటల్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని సందర్భంగా యజమాన్యాన్ని అభినందించారు. పేదలకు నాణ్యమైన వైద్యం తక్కువ ధరకు అందించాలని కోరారు. వైద్యవృత్తి అన్ని రంగాల్లోకెల్లా పవిత్రమైందన్నారు. రోగుల పట్ల మానవతా దృక్పథంతో సిబ్బంది పని చేయాలని సూచించారు , హాస్పిటల్ నిర్వాహకులు గైనకాలజిస్ట్ డాక్టర్ ఈగా శ్రీలత, డాక్టర్ ఈగా చంద్ర లు మాట్లాడుతూ వ్యాధిగ్రస్తులకు అంతర్జాతీయ స్థాయి వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో హాస్పిటల్ ను ప్రారంభించడం జరిగిందని, చికిత్స విభాగంలో అత్యాధునిక సాంకేతికత అందుబాటులో ఉందని అత్యంత నైపుణ్యం కలిగిన స్పెషలిస్టుల, నర్సులు టెక్నీషియన్ల బృందంతో ఇక్కడ అత్యున్నత స్థాయి చికిత్సలను అందిస్తామని తెలిపారు. సామాన్యులకు అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందించాలని సంకల్పాన్ని ప్రజలకు వివరించేందుకు, వైద్యము అందించేందుకు తమ ముందుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రమావత్ పద్మ శ్రీను నాయక్, హస్తినాపురం డివిజన్ బిఆర్ఎస్ అందోజు సత్యం చారి, బిజెపి డివిజన్ అధ్యక్షులు ఎరుకలమల్లేష్ గౌడ్, ఆస్పత్రి యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

# కె.యం. ప్రతాప్‌ని కలిసిన నూతన కమిటీ సభ్యులు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో ఉన్న కుతుబ్ షాహీ మసీద్ (అహ్లె సున్నత్వాల్ జమ్మత్) నూతన కమిటీ సభ్యులు ఆదివారం రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ ని కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రతాప్ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అల్లా ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. కుతుబ్ షాహీ మసీద్ నూతన కమిటీ సభ్యులు అందరినీ కలుపుకొని ముందుకు సాగాలని, సభ్యుల అభిప్రాయాలను గౌరవిస్తూ మసీద్ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుతుబ్ షాహీ మసీద్ (అహ్లె సున్నత్వాల్ జమ్మత్) నూతన కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ రషీద్, ఉపాధ్యక్షులు మమ్మద్ ముజీబ్, సయ్యద్ షమీముల్లా, ప్రధాన కార్యదర్శి ఫారూఖ్ షేక్, కోశాధికారి మమ్మద్ రియాజ్, సంయుక్త కార్యదర్శి మహమ్మద్ లియాకత్ అలీ, కమిటీ సభ్యులు షేక్ రఫీ ఉల్లా, మమ్మద్ అహ్మద్, మహ్మద్ ఆసిఫ్, మమ్మద్ మెహమూద్, మమ్మద్ షాబాజ్, మహమ్మద్ ఫర్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పాండురంగ విట్టల్ రుక్మిణి ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

జీడిమెట్ల మేజర్ న్యూస్ : భాష్ నగర్ డివిజన్ పరిధిలోని ఫాక్స్ సాగర్ సమీపంలో పాండురంగ విట్టల్ రుక్మిణి ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిహెచ్ఎంసి సుభాష్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాండురంగని ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారికి శాలువాలతో సన్మానం చేశారు. ఈ



కార్యక్రమంలో సీనియర్ బిఆర్ఎస్ నాయకులు ఆర్. బలరాం రెడ్డి, దుబాయ్ శీను, సంగీత పాత్ర, గణేష్ పాత్ర, ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తి శ్రద్ధల మధ్య విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్‌లో గ్యాస్ట్రిక్ క్యాన్సర్ చికిత్సపై లైవ్ సర్జికల్ వర్క్‌షాపు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: హైదరాబాద్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో గ్యాస్ట్రిక్ క్యాన్సర్ చికిత్సపై రెండు రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక లైవ్ సర్జికల్ వర్క్ షాపు విజయవంతంగా ముగిసింది. ఫిబ్రవరి 28 నుండి మార్చి 1 వరకు జరిగిన ఈ కార్యక్రమంలో గ్యాస్ట్రిక్ క్యాన్సర్‌కు సంబంధించిన ఆధునిక లాప్రోస్కోపిక్, రోబోటిక్ సర్జరీ విధానాలను ఆపరేషన్ థియేటర్ల నుండి నేరుగా లైవ్ టెలికాస్ట్ ద్వారా వైద్యులకు, వైద్య విద్యార్థులకు ప్రదర్శించారు. శస్త్రచికిత్సల సమయంలో ఎదురయ్యే సంక్లిష్టతలు, వాటిని అధిగమించే పద్ధతులు మరియు అత్యాధునిక సాంకేతికత వినియోగంపై నిపుణులైన వైద్య బృందం ఈ సందర్భంగా విస్తృతంగా చర్చించి, అభ్యాసకుల సందేహాలను నివృత్తి చేసింది. ఈ సందర్భంగా హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ టి.ఎస్. రావు మాట్లాడుతూ వైద్య రంగంలో వస్తున్న సరికొత్త ఆవిష్కరణలను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవడమే కాకుండా, ఆ విజ్ఞానాన్ని తోటి వైద్యులకు పంచడమే ఈ వర్క్ షాపు ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా వైద్యులు తమ నైపుణ్యాన్ని పెంచుకుని రోగులకు మరింత మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందని ఆయన వివరించారు. ఈ వర్క్ షాపులో డాక్టర్ టి.ఎస్. రావుతో పాటు ప్రముఖ ఆంకాలజిస్టులు డా. చంద్రశేఖర రావు, డా. జి.ఎస్. రాజు, డా. ముక్తా శ్రీనివాసులు, డా. ప్రతాప రెడ్డి, ఇతర విభాగాల వైద్యులు, రెండు తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన సర్జన్లు, వైద్య విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మఠాలు, పీఠాలపై దాడులు సహించం

### విశ్వహిందూ పరిషత్ హెచ్చరిక



సోమాజిగూడ /మేజర్ న్యూస్ : భాగ్యనగర్ శివారు కోకాపేటలోని శారద పీఠం భూములపై ప్రభుత్వ చర్యలపై విశ్వహిందూ పరిషత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. రాష్ట్రంలోని మఠాలు, పీఠాలు, మందిరాలపై దాడులు చేస్తే సహించబోమని విశ్వహిందూ పరిషత్ ధర్మాచార్య ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి హెచ్చరించారు. ఆదివారం మధ్యాహ్నం విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ బృందాలు శారద పీఠాన్ని సందర్శించి పరిశీలించాయి. ఈ సందర్భంగా పీఠాధిపతి స్వాత్మానంద స్వామితో ప్రత్యేకంగా సమావేశమై ప్రభుత్వ చర్యలపై చర్చించారు. అధికారులు ఇచ్చిన నివేదికల ఆధారంగా పీఠం భూముల విషయంలో తీసుకున్న నిర్ణయాలు హిందూ భక్తుల విశ్వాసాలను గాయపరుస్తున్నాయని బాలస్వామి అన్నారు. చట్టబద్ధంగా నమోదు చేసుకున్న స్థలాన్ని స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించడం తీవ్ర అభ్యంతరకరమని పేర్కొన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతూ హిందూ ధార్మిక సంస్థలపై ఏకపక్ష చర్యలు తీసుకుంటే హిందూ సమాజం తిరగబడుతుందని హెచ్చరించారు. శారద పీఠం భూములపై జారీ చేసిన జీవోను వెంటనే ఉపసంహరించుకొని, పీఠం భూముల పరిరక్షణకు ప్రత్యేక జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ధార్మిక సంస్థల భూముల విషయంలో ప్రభుత్వం పారదర్శకత పాటించాలన్నారు. స్వామీజీలతో, పీఠాధిపతులతో చర్చించకుండా తీసుకునే నిర్ణయాలు హిందూ సమాజం క్షమించదని స్పష్టం చేశారు. సనాతన సంప్రదాయాల పరిరక్షణలో స్వామీజీల పాత్ర అపారమని, వారిని అవమానించేలా చర్యలు తీసుకుంటే రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం రాజ్యశ్యామల మాతను దర్శించుకుని పీఠం పరిసర ప్రాంతాలను పరిశీలించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు రామారావు, రంగనాథ్, అంకిత్, మహేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో దేశంలోనే తొలి రిహాబిలిటేషన్ యూనివర్సిటీ


### సెయింట్ మేరీస్ విద్యాసంస్థ అరుదైన మైలురాయి



హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ విశ్వవిద్యాలయాల చట్టం కింద హైదరాబాద్‌లో సెయింట్ మేరీస్ రిహాబిలిటేషన్ యూనివర్సిటీ అధికారికంగా ఏర్పాటైంది. భారతదేశంలోనే మొట్టమొదటి పూర్తిస్థాయి సమగ్ర పునరావాస విశ్వవిద్యాలయంగా ఇది చరిత్ర సృష్టించనుంది. రాబోయే దశాబ్ద కాలంలో 30,000 మంది నిపుణులకు శిక్షణ ఇవ్వడం మరియు 15 లక్షల మందికి పైగా సేవలు అందించడమే లక్ష్యంగా ఈ సంస్థ రూపుదిద్దుకుంది. మల్టీ-డిసిప్లినరీ అప్రోచ్: ఫిజియోథెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ, స్పీచ్ లాంగ్వేజ్ పాథాలజీ, రిహాబిలిటేషన్ సైకాలజీ మరియు స్పెషల్ ఎడ్యుకేషన్ వంటి పలు విభాగాల్లో ఈ యూనివర్సిటీ అత్యాధునిక విద్యను అందించనుంది. భారీ మౌలిక సదుపాయాలు: ఈ క్యాంపస్‌లో 100 పడకల మెడికల్ రిహాబిలిటేషన్ హాస్పిటల్, 50 పడకల సైకియాట్రిక్ రిహాబిలిటేషన్ సెంటర్ మరియు ఒక ప్రత్యేక విద్యా పాఠశాల ఉన్నాయి. సాంకేతికతతో కూడిన విద్య: ఏఐ-ఆధారిత డయాగ్నస్టిక్ టూల్స్, రోబోటిక్స్ అసిస్టెడ్ రిహాబిలిటేషన్ మరియు బయోమెడికల్ ఇన్నోవేషన్ వంటి ఆధునిక అంశాలను పాఠ్యప్రణాళికలో చేర్చారు. సామాజిక మరియు ఆర్థిక ప్రభావం: భారతదేశం ప్రస్తుతం 21 రకాల వైకల్యాలను చట్టబద్ధంగా గుర్తిస్తోంది. ఈ నేపథ్యంలో శిక్షణ పొందిన నిపుణుల కొరతను తీర్చడానికి ఞవీ=ఖ కీలక పాత్ర పోషించనుంది. ఈ సంస్థ ద్వారా ఏటా సుమారు ?1,000 కోట్ల ఆర్థిక విలువ కలిగిన మానవ వనరులు సృష్టించబడతాయని అంచనా. కేవలం డిగ్రీలు ఇవ్వడమే కాకుండా, గ్రామీణ ప్రాంతాల్లో 150కి పైగా పునరావాస శిబిరాలను నిర్వహించాలని విశ్వవిద్యాలయం లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణ నాయకత్వం: హైదరాబాద్‌ను ఇప్పటికే గ్లోబల్ హెల్త్‌కేర్ హబ్‌గా మార్చిన తెలంగాణ ప్రభుత్వం, ఈ యూనివర్సిటీ ఏర్పాటుతో పునరావాస శాస్త్రాల రంగంలో కూడా రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపింది. మానసిక ఆరోగ్య సేవలు మరియు సమగ్ర విద్యలో ఇది ఒక విప్లవాత్మక మార్పుగా నిలవనుంది.

# ఇఫ్తార్ విందులు బడుగుల ఐక్యత వేదికలుగా మార్చుదాం

## ● జానో జాగో సంఘం నేత సయ్యద్ నిసార్ అహ్మద్ ● జానో జాగో రాష్ట్ర కమిటీ సభ్యుడిగా సయ్యద్ ముంతాజ్ నియామకం



చార్మినార్, మేజర్ న్యూస్; రంజాన్ మాసంలో జరుపుకొనే ఇఫ్తార్ విందులకు బీసీ, ఎస్సీ, ఎస్టీ ఇతర మైనార్టీ వర్గాల వారిని ఆహ్వానించి బడుగు వర్గాల ఐక్యత వేదికలుగా మార్చుదామని జానో జాగో (ముస్లింల అభివృద్ధి వేదిక) సంఘం జాతీయ అధ్యక్షులు సయ్యద్ నిసార్ అహ్మద్ పిలుపు నిచ్చారు. జానో జాగో సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికైన సయ్యద్ ముంతాజ్ కు జాతీయ అధ్యక్షులు సయ్యద్ నిసార్ అహ్మద్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా తంజీలూర్ రహమాన్ నోమాని నియమక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా సయ్యద్ నిసార్ అహ్మద్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల రాజ్యాధికారంతోనే అన్ని వర్గాల ఆశయాలు నెరవేరుతాయని ఆయన పేర్కొన్నారు. ఇందుకోసం మన దేశంలోని అన్ని బడుగు, బలహీన వర్గాల మధ్య ఐక్యత పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందుకోసం ముస్లిం సోదరులు ఇఫ్తార్ విందులను వేదికలుగా మార్చుకొని ఈ విందులకు ఎస్సీ, ఎస్టీ, బీసీ ఇతర మైనార్టీ వర్గాలను ఆహ్వానించాలని ఆయన సూచించారు. తమ సంఘం నేతలు చేపట్టే ఇఫ్తార్ విందులు ఈ తరహాలోనే నిర్వహించాలని జానో జాగో సంఘం నేతలకు సూచించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా సర్వమత సామరస్యం, విశ్వశాంతి కోసం పాటుపడటమే ఇస్లాం ఉద్దేశమన్న వాస్తవం ముస్లిమేతర సోదరులకు కూడా అవగాహన పెరుగుతుందన్నారు. అన్ని మతాల సారాంశం శాంతియేనన్నది ఈ ఇఫ్తార్ విందు వేదికల ద్వారా అందరికీ తెలియజేయాల్సిన అవసరముందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా తంజీలూర్ రహమాన్ నోమాని మాట్లాడుతూ ముస్లింలను రాజకీయంగా ఏకం చేయడంతోపాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ ఇతర మైనార్టీ వర్గాలతో కలసి పనిచేయడం జానో జాగో సంఘం ప్రధాన ఉద్దేశమని వెల్లడించారు. హిందూ, ముస్లిం, ఇతర మైనార్టీ వర్గాల మధ్య ఐక్యతకు తమ సంఘం పాటుపడుతుందని ఆయన వెల్లడించారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ వంటి ఎందరో ముస్లిం నేతలు నాడు హిందూ, ముస్లిం, సిక్కు ఇషాయిల ఐక్యతకు పాటుపడ్డారని ఆ మార్గంలోనే తమ జానో జాగో సంఘం పనిచేస్తుందని ఆయన వెల్లడించారు.

# నిజాంపేట్ సర్కిల్‌లో రహదారుల దుస్థితిపై ఆకుల సతీష్ టీం నిరసన

నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రధాన రహదారుల దుస్థితిపై ఆకుల సతీష్ టీం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఆదివారం నిజాంపేట్ భవ్యస్ ఆనంద్ సమీపంలో రోడ్డుపై ఏర్పడిన గుంతల వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాంపేట్ నుండి బాచుపల్లి, బాచుపల్లి నుండి ప్రగతి నగర్, ప్రగతి నగర్ నుండి జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ వరకు ఉన్న మెయిన్ రోడ్లలో దాదాపు 50 నుండి 100 ప్రాంతాల్లో భారీ గుంతలు ఏర్పడి ఉద్యోగులు, వ్యాపారులు, స్థానిక ప్రజలు ప్రతిరోజూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వందల కోట్లు ఖర్చు చేసినప్పటికీ కనీసం ప్రధాన రహదారులను సైతం మరమ్మతు చేయకపోవడం డిప్యూటీ కమిషనర్ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని విమర్శించారు. తక్షణమే నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని రోడ్ల గుంతలను పూడ్చి, ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాలనీలలో రోడ్ల పరిస్థితి మరింత దారుణంగా ఉందని, ఎక్కడ చూసినా గుంతలే కనిపిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంతల కారణంగా ప్రజలు వాహనాలపై నుంచి పడిపోతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అదేవిధంగా, మౌలిక వసతుల కల్పనలో విఫలమైన నిజాంపేట్ డిప్యూటీ కమిషనర్‌ను తక్షణమే బదిలీ చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించే అధికారిని నియమించాలని కోరారు. గ్రేటర్



హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ సర్కిల్‌ను కలిపినప్పటికీ పారిశుద్ధ్యం, డ్రైనేజ్ సమస్యలు, గుర్రం డెక్క, మురికి నీరు, దోమల విస్తృతి, గుంతల రహదారులు వంటి అనేక ప్రజా సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని విమర్శించారు. ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆకుల సతీష్ టీం డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్, వినయ్, సువాసిని శక్తి, ప్రసాద్, శశి, హనుమయ్య, మురళి, పాండు, సతీష్, ఎల్ల స్వామి, శ్రీనివాస్, రాము, గోవర్ధన్, సరోజ, సముద్ర వాణి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర విద్యా కమిషన్‌కు ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం లేఖ

## ● గౌరవ అధ్యక్షుడు కాసం ప్రభాకర్ ● ప్రధాన కార్యదర్శి జీడిపల్లి సైదుల్ రెడ్డి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ కు ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం (జి టి ఏ) వ్రాస్తున్న లేఖ.. ఎన్నో పోరాటాల త్యాగాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణలో రాజకీయ నాయకులు, ముఖ్యమంత్రి మొదలు చిన్న కార్పొరేటర్ వరకు .. చీఫ్ సెక్రటరీ మొదలు ఆఫీస్ సబార్డినేట్ వరకూ అందరూ కేవలం జీతం మాత్రమే తీసుకుని సమయపాలన పాటిస్తూ నిజాయితీగా పనిచేస్తుంటే , కేవలం ఉపాధ్యాయులు మాత్రమే అత్యధికంగా జీతాలు తీసుకుంటూ, అవి చాలక లంచాలు తీసుకుని విల్లాలు, భవంతులు, ఫాం హౌస్ లు కట్టుకుని ఖరీదైన కార్లలో తిరుగుతూ ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారు అనే గొప్ప సత్యాన్ని అన్వేషించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించినందుకు ముందుగా చైర్మన్, సభ్యులకు పేరు పేరునా నమస్సులు. అసలు విద్యా కమిషన్ చైర్మన్ , సభ్యులకు విద్యా వ్యవస్థ పైన కనీస అవగాహన లేకుండా, కేవలం ఉపాధ్యాయుల మీద తమ వ్యక్తిగత అభిప్రాయాన్ని ,ద్వేషాన్ని సమాజంలో వ్యాప్తి చేయడానికే మిమ్మల్ని నియమించింది అన్నట్లు మీ నివేదిక ఉన్నది.ప్రభుత్వ విద్యా వ్యవస్థ పతనానికి కారణం ఏమిటి ? పాఠశాలలో విద్యార్థుల నమోదు తగ్గడానికి ప్రధాన కారణం ఏమిటి ? మారుతున్న జీవనశైలికి అనుగుణంగా విద్యార్థులలో వస్తున్న మార్పులు ఏమిటి ? దానికి అనుగుణంగా తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించలేదు.ఉన్న పాఠశాలలను బలోపేతం చేయడం వదిలేసి ప్రభుత్వం మారిన ప్రతిసారీ కొత్త పేర్లతో పాఠశాలలు ఏర్పాటు చేస్తూ పోతే కాంట్రాక్టర్లకు, రాజకీయ నాయకులకు లాభం ఉంటుంది తప్ప సమాజానికి కాదు.. ఇలా అనేక అంశాలు అసంపూర్ణంగా ఉన్నాయి. ఇంకో అసలు ప్రధాన సమస్య గత రెండు దశాబ్దాలుగా పర్యవేక్షణ పోస్టులు ఖాళీగా ఉన్నాయి . అసలు ఏ వ్యవస్థ అయినా పూర్తి స్థాయిలో అజమాయిషీ చేసే అధికారి లేనప్పుడు, దాని పర్యవసానాలు ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.. 25 నుంచి 30 సంవత్సరాల పాటు సర్వీస్ చేసినా ,ఒక్క పదోన్నతి కూడా లేకుండానే ఉద్యోగ విరమణ చేస్తున్న ఉపాధ్యాయుల మానసిక పరిస్థితిని అసలు గమనంలోకి తీసుకోకపోవడం ఉపాధ్యాయ వృత్తి పట్ల కమీషన్ చైర్మన్, సభ్యులకు ఉన్న వ్యతిరేకతను నిర్లక్ష్యాన్ని , నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.... కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడింది అన్న చందంగా కమీషన్ యొక్క వ్యవహారం ఉంది.. ఇంటర్ బోర్డు విలీనం, బోధనేతర సిబ్బందికి జెఎల్స్ , డి ఎల్స్, ప్రిన్సిపల్స్ ఇవ్వకూడదని సూచించడంతో పాటు.. ప్రైవేట్ కాలేజీలకు ఫీజు రీఎంబర్స్మెంట్ ఇవ్వకూడదని చేసిన సూచనలు ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి దోహదం చేస్తాయి.. ఎం ఈ ఓ – 1, ఎం ఈ ఓ – 2 విధానం కూడా సమస్యా పరిష్కార మార్గం సుగమం చేస్తుంది... చివరిగా ఉపాధ్యాయులను అందరి ఉద్యోగుల మాదిరిగా జీతభత్యాల కోణంలో మాత్రమే చూడటం సమాజానికి తప్పుడు సంకేతాలను ఇస్తుంది అన్న విషయం కమీషన్ పరిగణనలోకి తీసుకుని తదనుగుణంగా సరైన నివేదిక సమర్పించి ఉంటే తెలంగాణలో ఏర్పాటు చేసిన మొదటి విద్యా కమిషన్ కు ఉపాధ్యాయుల నుండి ఇంతటి వ్యతిరేకతను చవిచూడాల్సి వచ్చేది కాదు. ఈ యథార్థాన్ని ఇప్పటికైనా కమీషన్, ప్రభుత్వం గుర్తించి తదనుగుణంగా సరైన కార్యాచరణను రూపొందించి , విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం కోరుకుంటుంది....

# ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలి.!- అలీ భాయ్




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని మదర్ ల్యాండ్ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ అలీ భాయ్ అన్నారు. ఆదివారం ఆర్టీసీ క్రాస్ రోడ్ లో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి ప్రసంగించారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గుపాల్ ప్రోత్సాహం మేరకు తమ అసోసియేషన్ అనేక సేవా కార్యక్రమాలను నిర్విరామంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఇందులో వాంగ అనాథలకు నిరంతరం అన్నదాన కార్యక్రమాలను ఇతర సేవ కార్యక్రమం నిర్వహిస్తూ వస్తున్నామని అన్నారు. అలీ భాయ్ కుమార్తె శశిధ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రాంనగర్ శీను,ఎడ్ల మల్లేష్, అబ్దుల్ నవాజ్,వెంకటేష్, శ్రీను, సత్తి, సంతు, ,. శ్రీమాన్, ఎస్. శేఖర్,కే.విశాల్, వేణు, అబ్దుల్ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# 'కలర్స్ హెల్త్ కేర్ 2.0' ప్రారంభం



మాదాపూర్ మేజర్ న్యూస్ : నగరంలోని హిమయత్‌నగర్ తిరుమల ఎస్టేట్‌లో ప్రముఖ హెల్త్, వెల్‌నెస్ సంస్థ 'కలర్స్ హెల్త్ కేర్' తన నూతన బ్రాంచ్ 'కలర్స్ హెల్త్ కేర్ 2.0'ను ఘనంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి దక్షిణ భారత సినీ నటి కేథరీన్ థెరీసా ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి కేంద్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని ఆధునిక సాంకేతిక సౌకర్యాలు పరిశీలించిన కేథరీన్ థెరీసా, కలర్స్ హెల్త్ కేర్ అందిస్తున్న సేవలను అభినందించారు. ప్రజలు ప్రస్తుతం ఆరోగ్యం, ఫిట్‌నెస్, జీవనశైలిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొంటూ, అందం మరియు ఆరోగ్యం సమపాళ్లలో ఉండేందుకు ఇలాంటి ఆధునిక కేంద్రాలు అవసరమని తెలిపారు. అత్యుత్తమ టెక్నాలజీతో నాణ్యమైన సేవలను అందించడం అభినందనీయమని అన్నారు. కలర్స్ హెల్త్ కేర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకట శివాజీ కూన మాట్లాడుతూ, 2004లో ప్రారంభమైన సంస్థ లక్షలాది మంది కస్టమర్ల విశ్వాసాన్ని పొందిందన్నారు. ఇరవై రెండు సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా అనేక బ్రాంచ్‌లను ఏర్పాటు చేసి, మారుతున్న కాలానికి అనుగుణంగా సేవలను '2.0'గా అభివృద్ధి చేశామని తెలిపారు. యూఎస్–ఎఫ్‌డీఏ ఆమోదం పొందిన సాంకేతికతతో అధిక బరువు, హెయిర్, స్కిన్ సమస్యలకు అంతర్జాతీయ ప్రమాణాల చికిత్సలు అందిస్తున్నామని వివరించారు. 5 ఎం మీడియా ఆధ్వర్యంలో జైదీప్ నిర్వహించిన ఈ కార్యక్రమానికి అభిమానులు, అతిథులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నగర ప్రజలకు ఆరోగ్యకరమైన జీవనశైలిని అందించాలనే లక్ష్యంతో కలర్స్ హెల్త్ కేర్ ముందుకు సాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

# మార్చి 3న కర్మన్ ఘాట్ శ్రీ ధ్యానాంజనేయ స్వామి ఆలయ ద్వార బంధనం



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : 03 మంగళవారము, పౌర్ణమి రోజున చంద్ర గ్రహణము ఏర్పడనున్నందున శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములో ఉదయం అభిషేకము, అలంకరణ, నివేదన అనంతరము ఉ.9.00 గం.లకు ద్వార బంధనం గావించబడును. తిరిగి 04 న ఉదయం సంప్రోక్షణ, అభిషేకము, అలంకరన అనతరము ఉ.8.00 గం.ల నుండి భక్తులకు దర్శనములు కల్పించబడునని ఆలయ పాలక మండలి చైర్మన్ సత్యనారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 03 న మంగళ వారము రోజున అన్నదానములు, వడ మాల ప్రసాదములు భక్తులకు అందుబాటులో ఉండవని తెలిపారు.

# ప్రజల సహకారంతోనే దేశ అభివృద్ధి సాధ్యం

## మియాపూర్‌లో లక్ష్మి ఇంపీరియా అపార్ట్‌మెంట్ వాసులతో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,రవికుమార్ యాదవ్ ముఖాముఖి






మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్‌లోని లక్ష్మి ఇంపీరియా అపార్ట్మెంట్ వాసులతో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ఒక శక్తివంతమైన దేశంగా ఎదుగుతోందని, " సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్" అనే సిద్ధాంతంతో ప్రతి వర్గానికి అభివృద్ధి, ప్రతి కుటుంబానికి భద్రత, ప్రతి యువకుడికి అవకాశాలు కల్పించడం లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయాలు చేయాలని, అభివృద్ధి విషయంలో అందరూ కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దేశం గత కొన్నేళ్లలో ఆర్థికంగా వేగంగా అభివృద్ధి సాధించిందని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, స్వచ్ఛ భారత్, అమృత్ 2.0 వంటి పథకాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని తెలిపారు.అపార్ట్మెంట్ వాసులు రహదారులు, ట్రాఫిక్ సమస్య, పిల్లల ఆట స్థలం, సీనియర్ సిటిజన్ల సౌకర్యాలు వంటి సమస్యలను వారి దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అపార్ట్మెంట్ వాసులు భారతీయ జనతా పార్టీ నాయకులు రాఘవేందర్ రావు, నాగుల్ గౌడ్, సీతారామరాజు, మాణిక్ రావు, లక్ష్మణ్ ముదిరాజ్, పట్టాభిరామ్, మాన్యం తదితరులు పాల్గొన్నారు.

# 'కుమ్మెర ఘటనపై నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి'



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : నాగర్‌కర్నూల్ కుమ్మెర ఘటనపై బాధితులకు న్యాయం జరగాలని, నిందితులకు కఠిన శిక్ష విధించాలని విశారదన్ మహరాజ్ కోరారు. బాగ్‌లింగంపల్లిలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిందితులపై ఎస్సీ ఎస్టీ ఎట్రాసిటీ కేసు, మర్డర్ కేసు, మహిళలను అవమానించిన కేసులు పెట్టాలని , అందుకు సంబంధించిన ఆధారాలను ఆయన వివరించారు.ఇద్దరు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మహిళలు బాధిత కుటుంబం లో ఉన్నారని సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం ఎస్సీ ఎస్టీ కేసుకు అర్హమైన నిబంధనలు ఉన్నాయని తెలిపారు. చనిపోయిన పాప తల్లి మౌనిక(యాదమ్మ) బీసీ వంశరాజులు కుటుంబంలో పుట్టినా ఎస్సీ మాదిగ సామాజిక వర్గంలో పెరగిందన్నారు.చంద్రకళ కూతురు కీర్తి భర్త ఎస్సీ అని ,రెండో కోడలు మహేశ్వరి ఎస్సీ మాల అని తెలిపారు.ప్రొ.కుమారస్వామి, ప్రొ.రాజునాయక్,రాఘవేంద్ర, పలువురు రజక నేతలు ఈ విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.కుమ్మెర బాధితులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో ఈ విలేకరుల సమావేశం జరిగింది.

# రాబోయే గ్రేటర్ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ

**- జనసేన పార్టీ జాతీయ కార్యదర్శి రామ్ తాలూరి**



ముషీరాబాద్ మేజరు న్యూస్ : జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ముషీరాబాద్ నియోజకవర్గం జన సేన పార్టీ ఇంచార్జ్ బిట్ల రమేష్ ఆధ్వర్యంలో జాయినింగ్ ప్రోగ్రాం జరిగింది. ఆర్టీసీ క్రాస్ రోడ్ వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జన సేన పార్టీ జాతీయ కార్యదర్శి రామ్ తాలూరి, ప్రచార కార్యదర్శి ఆర్ కె.సాగర్ నాయుడు, సినీ నటుడు తనిష్క్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు బిట్ల రమేష్ తో కలిసి పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా యువతకు కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో జనసేన పార్టీ తెలంగాణలో మరింత బలోపేతం అవుతుందన్నారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి సమాజంలో గౌరవం, పార్టీలో గుర్తింపు మాత్రమే కాకుండా, ప్రమాదవశాత్తూ మరణించిన, గాయాల బారిన పడిన ఎంతోమంది జనసైనికుల కుటుంబాలకు ఆసరాగా నిలిచింది జనసేన సభ్యత్వం ద్వారా అందిస్తున్న బీమా సదుపాయం అందచేస్తుందన్నారు. ప్రమాదవశాత్తూ మరణించిన 953 మందికి కింద బీమా 47 కోట్ల 65 లక్షల రూపాయలను అందచేయడం జరిగిందని అన్నారు. ప్రమాదవశాత్తూ గాయపడిన 527 మందికి సుమారు పద్దొమ్మిది కోట్ల అరవై ఒక్క లక్షల రూపాయలు పైచిలుకు అందజేయడం జరిగిందన్నారు. జనసేన సాధక్" ను సంప్రదించి జనసేన ఉద్యమి సభ్యత్వం కోసం నమోదు చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బిట్ల రమేష్ మాట్లాడుతూ... నియోజకవర్గంలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా సాగుతుందని అన్నారు. పార్టీని మరింత బలోపేతం చేస్తామని అందుకోసం యువతను అందర్నీ కలుపుకొని ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పలు డివిజన్ల అధ్యక్షులు నరేష్, కళ్యాణ్, పవన్ గౌడ్, సుబ్బారావు, వంశీ, ప్రవీణ్ కుమార్, వెంకట్, గౌరీ, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత విశ్వకర్మ మహాసభ మల్కాజ్‌గిరి నియోజకవర్గం అధ్యక్షులుగా సుదర్శనాచారి

## నియామక పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅఖిల భారత విశ్వకర్మ మహాసభ మల్కాజ్‌గిరి నియోజకవర్గం అధ్యక్షులుగా సుదర్శనాచారి నియమితులయ్యారు. ఈ మేరకు అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం, ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, వర్కింగ్ ప్రసిడెంట్ గుండోజు గంగాధర్‌చారి, కోశాధికారి అవాంచ మురళి, అధికార ప్రతినిధి పడల సతీష్‌చారి, ఉపాధ్యక్షులు కాసోజు శ్రీనివాసచారి, ప్రచార కార్యదర్శి కొల్లోజు సురేష్‌చారి, మహిళా గౌరవ సలహాదారులు కనపర్తి లక్ష్మణాచారి, ఉపాధ్యక్షురాలు సావిత్రి పట్నాల, మహిళా విభాగం కార్యదర్శి ఇంద్రాల అశ్విని, ఉపాధ్యక్షురాలు బోనాల ఇందిర, ఉప్పు రోజా, వరలక్ష్మి లు సుదర్శనాచారికి నియామక పత్రం అందజేశారు.

# సైన్స్ ఎక్స్‌పో 2026 విజయవంతంగా నిర్వహణ





హైదరాబాద్, మేజర్ న్యూస్: 2026 ఫిబ్రవరి 28వ తేదీన సైన్స్ ఎక్స్‌పో ఘనంగా మరియు విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత మరియు ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ ఎన్. శ్రీనివాస్ గారు (RPO Navy) హాజరై విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు. శాస్త్ర విజ్ఞానం దేశ అభివృద్ధిలో ఎంతో ముఖ్యమని ఆయన తన ప్రసంగంలో తెలియజేశారు. అలాగే గౌరవ అతిథిగా డీన్ శ్రీ మధు కుమార్ గారు హాజరై విద్యార్థుల ప్రతిభను మరియు వారి కృషిని అభినందించారు.విద్యార్థులు ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, పర్యావరణ శాస్త్రం మరియు సాంకేతిక విజ్ఞానం వంటి విభాగాలలో అద్భుతమైన ప్రాజెక్టులు మరియు వర్కింగ్ మోడల్స్‌ను ప్రదర్శించారు. వారి ప్రదర్శనలు సృజనాత్మకత, జట్టు భావన మరియు ప్రాయోగిక జ్ఞానాన్ని ప్రతిబింబించాయి.మా గౌరవనీయ ప్రిన్సిపాల్ శ్రీమతి ఏ. కల్పనా గారు సభను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పటికప్పుడు కొత్త విషయాలను తెలుసుకోవాలని, పరిశోధనాత్మక దృక్పథంతో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.ఈ సైన్స్ ఎక్స్‌పో కార్యక్రమం అందరికీ ప్రేరణనిచ్చే విధంగా విజయవంతంగా ముగిసింది.

# వనస్థలిలో ఆఖరి రోజు ఆకట్టుకున్న శ్రీ దేవి భాగవతం ప్రవచనం




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం భక్త సమాజం - శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భాగవత సప్తాహం కార్యక్రమంలో భాగంగా ఆఖరి రోజు శ్రీ దేవి భాగవతం ప్రవచనం ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుంది. ఆఖరి రోజు ప్రవచనంలో మణి దీపిక వర్ణన - అర్ధం తెలియజేస్తు ఆ ఘట్టాన్ని భక్తులకు మరింత ఆకట్టుకునే విధంగా బ్రహ్మ శ్రీ ఎనమంద్ర జగన్మోహన్ శర్మ తన ప్రవచనం ద్వారా అలరించారు. ప్రవచన ప్రారంభంలో దేవాలయ కార్యవర్గ సభ్యులు ప్రధాన పూజారి, భక్తులు పాల్గొని ప్రవచన కర్తను ఘనంగా సత్కరించారు.





# వసంతనగర్‌లో ప్రజాభివృద్ధికి నూతన దిశ

## ధర్మారెడ్డి కాలనీ ఫేజ్--2లో సొంత నిధులతో సదుపాయాల ఆరంభం



కూకట్‌పల్లి, మేజర్ న్యూస్ : నగర విస్తరణతో పెరుగుతున్న కాలనీల్లో మౌలిక సదుపాయాల అవసరం రోజురోజుకూ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో వసంతనగర్ డివిజన్ పరిధిలోని ధర్మారెడ్డి కాలనీ ఫేజ్--2లో ఆదివారం నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాలు స్థానికుల దృష్టిని ఆకర్షించాయి. ప్రజా భాగస్వామ్యంతో జరిగిన ఈ కార్యక్రమం కాలనీ అభివృద్ధికి కొత్త ఊపును తీసుకొచ్చింది. కాలనీ పార్కులో విశ్రాంతి సదుపాయాల కొరతను దృష్టిలో ఉంచుకుని, కాంగ్రెస్ నాయకుడు మాకినేని యాకనారాయణ (వినోద్) తన సొంత నిధులతో బెంచీలు ఏర్పాటు చేయించారు. అదేవిధంగా యువతకు క్రీడా వేదికగా నిలిచే బాక్స్ క్రికెట్ గ్రౌండ్ నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించడం గమనార్హం. ఇటువంటి కార్యక్రమాలు స్థానిక స్థాయిలో సామాజిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కాలనీ వాసులు పారిశుద్ధ్యం, డ్రైనేజీ, వీధిదీపాలు, రోడ్ల మరమ్మతులు వంటి సమస్యలను ప్రస్తావించారు. ప్రజల అభ్యర్థనలపై స్పందించిన ఆయన, సంబంధిత శాఖలతో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. స్థానిక సమస్యలను ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడం, వాటిపై తక్షణ స్పందన రావడం ప్రజాస్వామ్య వ్యవస్థలో సానుకూల సంకేతమని స్థానికులు పేర్కొన్నారు. అనంతరం కాలనీ వాసులు బండి రమేష్ ని, మాకినేని యాకనారాయణ (వినోద్) గారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, సెక్రటరీ దయాకర్ గుప్త, ఎస్.ఎస్. కాలనీ పెద్దలు సంపత్ రెడ్డి, స్థానిక నాయకులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా 'హర్ ఘర్, హర్ దిన్, చికెన్ ప్రోటీన్' ప్రచారం ప్రారంభం

కొండాపూర్ మేజర్ న్యూస్ : వరల్డ్ ప్రోటీన్ డే సందర్భంగా ఐ బి గ్రూప్ 'హర్ ఘర్, హర్ దిన్, చికెన్ ప్రోటీన్' పేరుతో దేశవ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించింది. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు 20 రాష్ట్రాల్లోని 2,500కు పైగా తహసీల్స్‌ను కవర్ చేస్తూ సాగుతున్న ఈ ప్రచారం, దేశంలో మహిళలు, పిల్లల్లో అధికంగా ఉన్న ప్రోటీన్ లోపం పై ప్రజల్లో చైతన్యం కల్పించడమే లక్ష్యం గా ముందుకు సాగుతోంది. భారతదేశంలో సుమారు 73 శాతం మంది ప్రోటీన్ లోపంతో బాధపడుతున్నారనే వాస్తవాన్ని ప్రజలకు తెలియజేస్తూ, సమతుల ఆహార ప్రాముఖ్యతను వివరించారు. గ్రామీణ, సెమీ పట్టణ ప్రాంతాల ప్రజలను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన ఈ కార్యక్రమంలో, రోజువారీ ఆహారంలో ప్రోటీన్ తీసుకోవడం ఎంత అవసరమో ఐబీ గ్రూప్ బృందాలు వివరిస్తున్నాయి. తెలంగాణలో జనగాం, జోగులాంబ గద్వాల్, మెడ్చల్--మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, నల్గొండ, కరీంనగర్ సహా మొత్తం 18 జిల్లాల్లో ఈ ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. గ్రామాలు, తహసీల్స్‌ను సందర్శిస్తూ సర్పంచ్‌లు, గ్రామ నాయకులు, స్థానిక పెద్దల సహకారంతో సమావేశాలు నిర్వహించారు. ఈ అవగాహన సమావేశాల్లో పిల్లలు, మహిళలు, పురుషులకు అవసరమైన రోజువారీ ప్రోటీన్ పరిమాణాన్ని సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించారు. తక్కువ ఖర్చుతో లభించే ప్రోటీన్ ఆహార వనరులను రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలని సూచించారు. అలాగే ప్రత్యక్షంగా చికెన్ వంటకాల ప్రదర్శనలు నిర్వహించి, 100 గ్రాముల చికెన్‌లో సుమారు 27 గ్రాముల ఉన్నత నాణ్యత గల ప్రోటీన్ లభిస్తుందని




తెలియజేశారు. పోషకాహార లోపాన్ని తగ్గించడమే ఈ ప్రచార ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం పై ఐబీ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ బహదూర్ అలీ మాట్లాడుతూ, ప్రతి ఇంటికి ప్రోటీన్ ప్రాముఖ్యత పై అవగాహన తీసుకెళ్లడమే తమ లక్ష్యమన్నారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలకు ప్రోటీన్ లోపం తీవ్రమైన ప్రజారోగ్య సమస్యగా మారిందని పేర్కొన్నారు. ప్రోటీన్ తీసుకోవడం ఇక ఐచ్ఛికం కాదని, ఆరోగ్యకరమైన, బలమైన భారతదేశ నిర్మాణానికి ఇది అత్యవసరమని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా సాగుతున్న ఈ ప్రచారం, ప్రోటీన్ లోపాన్ని నిర్మూలించేందుకు జాతీయ ఉద్యమం గా మారుతోందని ఆయన తెలిపారు.

# భరత్ నగర్ కాలనీ పార్కులో డా. ఎం.వి. సౌందర్య స్వామికి శ్రద్ధాంజలి



కూకట్ పల్లి మేజర్ న్యూస్: భరత్ నగర్ కాలనీ పార్కులో చిలుకూరి బాలాజీ దేవస్థాన ప్రధాన అర్చకులు, చిలుకూరు బాలాజీ దేవస్థానం చైర్మన్ డాక్టర్ ఎం.వి. సౌందర్య స్వామి కి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన సేవలను స్మరించుకుంటూ పూలమాల వేసి నివాళులు అర్పించారు. సమాజానికి ఆధ్యాత్మిక దిశానిర్దేశం చేసిన ప్రముఖ ధార్మిక వ్యక్తిగా డా. సౌందర్య స్వామి నిలిచారని పలువురు అభిప్రాయపడ్డారు. ఆయన సేవలు భక్తుల హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భరత్ నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు, మిత్రబృందం భారీ ఎత్తున పాల్గొన్నారు. వెంకటేశ్వరరావు, బుచ్చిబాబు, రవీందర్, సంతోష్ కుమార్, పాండు, సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, రాంబాబు, బిక్షపతి గౌడ్, నాగేశ్వరావు, సూర్యనారాయణ మూర్తి, ఉమా, సప్పిడి శ్రీనివాస్ రవి, మురళీ, మోహన్ శర్మ, శంకర్ తదితరులు హాజరై స్వామి సేవలను స్మరించుకున్నారు.

# వివిన్ టవర్స్ ఐపిఎల్ శాఖలో ఘనంగా "వైజ్ఞానిక ప్రదర్శన"

కూకట్ పల్లి జోన్ మాదాపూర్ కు చెందిన స్థానిక శ్రీచైతన్య ఐ పి ఎల్ పాఠశాల వివిన్ టవర్స్ లో జాతీయ వైజ్ఞానిక దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శన ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది ఈసందర్భంగా 8 , 9 వ తరగతి చిన్నారులు ఏర్పాటు చేసిన వైజ్ఞానిక నమూనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిన్నారులు వాటి విశిష్టతను అవి పనిచేసే విధానాన్ని సందర్శకులకు వివరించి తమ ప్రతిభ చూపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ పి. శివకుమార్ హాజరై కార్యక్రమానికి వన్నె తెచ్చారు. విద్యార్థులలో దాగివున్న సృజనాత్మక శక్తికి వారు రూపొందించిన నమూనాలు నిదర్శనంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎజిఎం శివరామకృష్ణ, ఆర్ ఐ పద్మజ కోఆర్డినేటర్ వెంకట శివ ప్రిన్సిపాల్ శిరీషలు పాల్గొని విద్యార్థులను అభినందించారు.




# స్పామ్ మెసేజ్‌లకు చెక్

## చేతులు కలిపిన ఎయిర్‌టెల్, గూగుల్

హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశపు ప్రముఖ టెలికాం సంస్థ భారతీ ఎయిర్‌టెల్ మరియు టెక్ దిగ్గజం గూగుల్ప్రతిష్టాత్మకమైన భాగస్వామ్యాన్ని ప్రకటించాయి. కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత ఆర్సీఎస్ (రిచ్ కమ్యూనికేషన్స్ సర్వీసెస్)మెసేజింగ్ ద్వారా కోట్లాది మంది భారతీయ వినియోగదారులకు సురక్షితమైన మరియు స్పామ్-రహిత సందేశ అనుభూతిని అందించడమే ఈ ఒప్పందం ప్రధాన ఉద్దేశ్యం. ఈ భాగస్వామ్యం వల్ల కలిగే ప్రయోజనాలు: అత్యున్నత భద్రత: ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ ఇంటెలిజెన్స్, గూగుల్ ఆర్సీఎస్ ప్లాట్‌ఫామ్ కలిసి మొబైల్ స్పామ్, డిజిటల్ మోసాలను భారీగా తగ్గిస్తాయి. రిచ్ మెసేజింగ్ అనుభవం: వినియోగదారులు అధిక నాణ్యత గల ఫోటోలు, వీడియోలు మరియు రియాక్షన్‌లతో కూడిన మెసేజ్‌లను పంపుకోవచ్చు. ఐదు అంచెల రక్షణ: 1. సందేశం పంపేవారి గుర్తింపును ధృవీకరించడం. 2. వినియోగదారుల డీఎన్డీ (డు నాట్ డిస్టర్బ్) ప్రాధాన్యతలను గౌరవించడం. 3. వ్యాపార ప్రకటనల స్పామ్ మెసేజ్‌లను బ్లాక్ చేయడం. 4. ప్రమాదకరమైన లింక్‌లు (మాలిసియస్ డొమైన్స్) ఉన్న మెసేజ్‌లను ఫిల్టర్ చేయడం. 5. గూగుల్ మరియు ఎయిర్‌టెల్ ఏఐ ఫిల్టర్లు సంయుక్తంగా అనుమానిత సందేశాలను నిలిపివేయడం. ఎయిర్‌టెల్ ఘనత: గత ఏడాదిన్నర కాలంలో ఎయిర్‌టెల్ తన ఏఐ సాంకేతికత ద్వారా సుమారు 71 బిలియన్ల స్పామ్ కాల్స్, 2.9 బిలియన్ల స్పామ్ ఎస్ఎంఎస్ (సఎస్ఎంఎస్ ) లను అడ్డుకుంది. దీనివల్ల నెట్‌వర్క్‌లో జరిగే ఆర్థిక నష్టాలు 68.7% మేర తగ్గాయి. కస్టమర్ల రక్షణే మా మొదటి ప్రాధాన్యత. గూగుల్‌తో కలిసి మేము కేవలం టెలికాం పరిధిలోనే కాకుండా, మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌లలో కూడా కస్టమర్లకు పూర్తి స్థాయి భద్రతను కల్పిస్తున్నామని ఎయిర్‌టెల్ వైస్ ఛైర్మన్ గోపాల్ విఠల్అన్నారు. ఆండ్రాయిడ్ ఎకోసిస్టమ్ ప్రెసిడెంట్ సమీర్ సామంత్ మాట్లాడుతూ, వినియోగదారులు ధైర్యంగా కమ్యూనికేట్ చేసుకునేలా మెసేజింగ్ భద్రతను ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.

# జనసేన ఉద్యమీ సభ్యత్వ నమోదు ప్రారంభం

## ఉద్యమి సభ్యత్వ నమోదు శిబిరాని ప్రారంభించిన పార్టీ సైబరాబాద్ కార్పొరేషన్ కో- ఆర్డినేటర్: ప్రేమ కుమార్



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: నియోజకవర్గం లోని గాయత్రి నగర్ డివిజన్ పవన్ నాయుడు, బండారు ప్రసన్న అంజనీయులు ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన జనసేన పార్టీ క్రియాశీలక ఉద్యమి సభ్యత్వ నమోదు శిబిరానికి ముఖ్య అతిథిగా సైబరాబాద్ కార్పొరేషన్ కో- ఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ జనసైనికులు, వీర మహిళలు బాధ్యతగా గాయత్రి నగర్ డివిజన్ లోని ప్రతి ఇంటికి వెళ్లి పార్టీ సిద్ధాంతాలను వివరించి పార్టీ లోకి ఆహ్వానించి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలి దయాకర్, కొల్లా శంకర్,వేముల మహేష్, ప్రభు చైతన్య, రణదీప్, గాయత్రి నగర్ డివిజన్ జనసైనికులు జాలరవి, రామారావు ,వీర బాబు , వీర మహిళలు లక్ష్మి, ప్రమీల, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కోసం ఫలక్ నూమా పీఎస్ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్




చార్మినార్, మేజర్ న్యూస్: జాతీయ రోడ్డు భద్రతా మాస ఉత్సవాల సందర్భంగా ట్రాఫిక్ నియమనిబంధనలపై ఫలక్ నూమా ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ బాలకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో బహదూర్‌పురా ఎక్స్ రోడ్ వద్ద సామాన్య ప్రజలు, ఆటో, డీసీఎం డ్రైవర్లతో సడక్ సురక్ష్ జీవన్ రక్ష లో భాగంగా అరైవ్ అలైవ్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ బాలకృష్ణ గౌడ్ మాట్లాడుతూ....ప్రతి వాహన దారుడు కచ్చితంగా రోడ్డు నియమ నిబంధనలు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపకూడదని, డ్రైవర్ పిలియన్ రైడర్ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, ఓవర్ టేకింగ్ కుడి వైపు నుండి మాత్రమే చేయాలి, అన్ని ఫోర్ వీలర్ డ్రైవర్లు, అందులో ఉన్నవారు సీట్ బెల్టులు ధరించాలని ఆయన సూచించారు.

# వైభవంగా సేవా భారతి 'రన్ ఫర్ ఏ గర్ల్ చైల్డ్'- 10వ ఎడిషన్‌లో పదివేల మంది రన్నర్ల భాగస్వామ్యం

**- పాల్గొన్న కలెక్టర్ హరిచంద్రన, భారత దిగ్గజ క్రికెటర్ మిథాలీ రాజ్ , ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ పి. చంద్రశేఖర రెడ్డి ప్రభృతులు**




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గచ్చిబౌలి స్టేడియం ఆదివారం నాడు జనసందోహంతో నిండిపోయింది. సేవా భారతి తెలంగాణ తన ప్రతిష్టాత్మక వార్షిక ఈవెంట్ 'రన్ ఫర్ ఏ గర్ల్ చైల్డ్' 10వ ఎడిషన్‌ను ఘనంగా నిర్వహించింది. 5 కే, 10 కే మరియు 21 కే విభాగాలలో జరిగిన ఈ పరుగులో పది వేలకు పైగా మంది ఉత్సాహంగా పాల్గొన్నారు. గత దశాబ్ద కాలంగా విద్య, ఆరోగ్యం మరియు నైపుణ్యాభివృద్ధి ద్వారా బాలికల జీవితాల్లో ఈ కార్యక్రమం తీసుకువచ్చిన మార్పును ఈ వేడుక ప్రతిబింబించింది. ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ , పాల్‌టెక్ , గ్లోబల్ డేటా మరియు ఇతర 75 కార్పొరేట్ భాగస్వాముల సహకారంతో ఈ రన్ నిర్వహించబడింది. ఈ 10వ వార్షికోత్సవ పరుగును హైదరాబాద్ జిల్లా కలెక్టర్ డీ. హరి చందన , భారత దిగ్గజ క్రికెటర్ మరియు మహిళా జాతీయ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్, ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సేల్స్ అండ్ మార్కెటింగ్ పి. చంద్రశేఖర రెడ్డి, గ్లోబల్ డేటా ఎండి రాహుల్ భాటియా, పాల్‌టెక్ కో-ఫౌండర్ శాంతి పాల్ రెడ్డి , సేవా భారతి వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సుమలత జెండా ఊపి ప్రారంభించారు . ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన మాట్లాడుతూ ఈ 10వ ఎడిషన్ మహిళా సాధికారత దిశగా మన నగరం సాగిస్తున్న ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయి. ఇది కేవలం నిధుల సేకరణ కార్యక్రమం మాత్రమే కాదు, ఒక ముఖ్యమైన అవగాహన ఉద్యమం. మన సమాజంలోని అణగారిన వర్గాల బాలికల సాధికారతపై దృష్టి పెట్టడం ద్వారా మనం మరింత బలమైన, సమ్మిళిత దేశాన్ని నిర్మిస్తున్నాము. అని అన్నారు. మిథాలీ రాజ్ మాట్లాడుతూ ఈ ఆశయం కోసం వేలాది మంది హైదరాబాదీలు పరుగెత్తడం చూడటం ఎంతో స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ పి. చంద్రశేఖర రెడ్డి మాట్లాడుతూ: గత దశాబ్ద కాలంగా ఈ ఉద్యమంలో మేము భాగస్వాములైనందుకు గర్వంగా ఉందని, ఒక బాలికకు అందే విద్య కుటుంబాలను మరియు దేశాన్ని మార్చే శక్తిని కలిగి ఉంటుందన్నారు.

# చేనేతకారులకు మరింత చేయూతనివ్వాలి

**- పద్మశ్రీ డాక్టర్ జి పద్మజా రెడ్డి వెల్లడి**

**- కళింగ కల్చరల్ సెంటర్ లో జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభం**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12లో గల కళింగ కల్చరల్ సెంటర్ లో ఏర్పాటైన జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన - 2026 ను పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రఖ్యాత కూచిపూడి నృత్యకారిణి డాక్టర్ జి పద్మజా రెడ్డి ఆదివారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇక్కడి హాలు లో కొలువుదీరిన చేనేత కారులు వస్త్రోత్పత్తులను ఆమె తిలకిస్తూ చేనేత కారులతో వాటి తయారీ విధానం, ప్రత్యేకత తెలుసుకుంటూ కలవడిగా తిరిగారు. చేనేత ఉత్పత్తులకు నేటికి వన్నె తగ్గలెదని, నేటి తరం యువత కూడా హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారని డాక్టర్ జి పద్మజా రెడ్డి అన్నారు. నిర్వాహకులు జయేష్ గుప్తా మాట్లాడుతూ ఈ నెల 8వ తేది వరకు కొనసాగుతున్న ఈ వస్త్ర ప్రదర్శన లో దేశం లోని 14 రాష్ట్రాల నుండి చేనేత కారులు , చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్లూమ్ చీరలు, డ్రెస్ మెటిరియల్ వంటి 74 వేల రకాల వస్త్ర ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని వివరించారు.

# సందడిగా నారాయణ స్కూల్‌లో "కహానియోన్ కా కారవాన్" పోటీలు

గచ్చిబౌలి మేజర్ న్యూస్ : నారాయణ స్కూల్ బ్రాంచ్‌లో విద్యార్థుల కోసం "కహానియోన్ కా కారవాన్" కథా వచనం పోటీలు ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీల్లో విద్యార్థులు భారీగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. స్కూల్ ప్రాంగణం చిన్నారుల కథల సందడితో కళకళలాడింది.పోటీల్లో భాగంగా చిన్నారులు జానపద కథలు, నీతి కథలు, సృజనాత్మక కథలను ఆత్మవిశ్వాసంతో వేదిక పై వినిపించి అందరినీ ఆకట్టుకున్నారు. భావవ్యక్తీకరణ, స్పష్టమైన ఉచ్చారణ, వేదిక పై ధైర్యం వంటి అంశాల ఆధారంగా న్యాయనిర్ణేతలు విజేతలను ఎంపిక చేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ట్రోఫీలు, పథకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె. కృష్ణవేణి మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో భాషా నైపుణ్యాలు, సృజనాత్మకత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. విద్యార్థులు పుస్తకాల పట్ల ఆసక్తి పెంచుకుని, కథల ద్వారా విలువలను అలవర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమానికి జి.ఎం గోపాల్ రెడ్డి, ఏ.జి.ఎం హేమంబర్, ఆర్.ఐ రవి ప్రసాద్, ఏఓ శ్రీశైలం యాదవ్ , ఆర్ డి హెడ్‌లు మహేశ్వరి, మీనా, శివరంజని, హెచ్.ఆర్ విలాసిత, కోఆర్డినేటర్ శిరీష, వైస్ ప్రిన్సిపాల్ శాలిని ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తల్లిదండ్రులు స్కూల్ యాజమాన్యాన్ని అభినందిస్తూ కార్యక్రమాన్ని ప్రశంసించారు.




# ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తాం

**- అవసరమైన వారు తన నంబర్ కు ఫోన్ చేయవచ్చు**

**-కూకట్ పల్లి నియోజకవర్గ సోషల్ మీడియా వారియర్ పిడికిటి గోపాల్ చౌదరి**



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: కూకట్ పల్లి నియోజకవర్గంలోని ఉమ్మడి కె.పి.హెచ్.బి. డివిజన్ ప్రజలకు గమనిక గతంలో మాదిరి ఎలాంటి సమస్యలు ఉన్నా మౌలిక వసతులు సమస్యలు ఉన్న 24 గంటలు మీకు అందుబాటులో మేము ఉంటామని కూకట్ పల్లి నియోజకవర్గం సోషల్ మీడియా వారియర్ పిడికిటి గోపాల్ చౌదరి స్పష్టం చేశారు. నీటి సరఫరా నుండి చెత్త సేకరణ దగ్గర నుంచి లేదా ప్రభుత్వ ఆసుపత్రి సంబంధించి ఎలాంటి సమస్యలో ఉన్న లేదా ఆ సమస్యలు ఆలస్యం అవుతున్న నిరభ్యంతరంగా నాకు తెలుపగలరు ఎల్లప్పుడు మీ అందుబాటులో ఉంటూ మీ సమస్యలు పరిష్కారానికి మన టి పి సి సి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ బండి రమేష్ ఆశీస్సులతో మీ సమస్యలను వెంటనే పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నాం. తన మొబైల్ నెంబర్ 70324266 66 ఎల్లప్పుడూ 24 గంటలు ఎప్పుడైనా సరే మీరు ఫోన్ చేయవచ్చు వాట్సాప్ లో మీ సమస్యలు పెట్టవచ్చని స్పష్టం చేశారు.

# దివ్యాంగుడికి మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ చేయూత... ఎలక్ట్రిక్ ట్రైసైకిల్ వీల్ చైర్ అందజేత



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని తారా నగర్ శ్రీ శ్రీ శ్రీ తుల్జా భవాని ఆలయం ఆవరణలో నిరాశ్రయుడైన ఒంటరి దివ్యాంగుడికి తాజా మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తన సొంత ఖర్చులతో ఎలక్ట్రిక్ ట్రైసైకిల్ వీల్ చైర్‌ను అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ తుల్జా భవాని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ ప్రతినిధులు కార్పొరేటర్‌ను శాలువాతో సత్కరించారు. అనంతరం రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ దివ్యాంగులు ఎవరిపై ఆధారపడకుండా స్వతంత్రంగా జీవించేందుకు అవసరమైన సహాయం అందించడం తన బాధ్యతగా భావిస్తున్నానన్నారు. దివ్యాంగుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, ఆలయ చైర్మన్ బీ. రాజశేఖర్ రెడ్డి, రాజ్ కుమార్, రమేష్, సుధాకర్ రెడ్డి, ప్రవీణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్‌గాంధీనగర్ బస్తీ అధ్యక్ష్యునిగా ఆనంద్



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. డివిజన్ పరిధిలోని రాజీవ్‌గాంధీనగర్ బస్తీ సంక్షేమ సంఘం అధ్యక్ష్యునిగా సీహెచ్.ఆనంద్ కుమార్ ఎన్నికైయ్యారు. ఈ మేరకు స్థానికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో 810 ఓట్లకు గాను పోలైన 765లో 19 ఓట్లు చెల్లనివికాగా ఆనంద్‌కు 423, ప్రత్యర్థి శాంతకుమార్ 323 ఓట్లు పొందారు. 100 ఓట్లతో ఆనంద్ విజయం సాధించినట్లు ప్రకటిస్తు ఎన్నికల అధికారి సునిల్ జాదవ్ ఆనంద్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఎన్నికల్లో సహాయకులుగా శేఖర్, అభిలాష్ , శావ వ్యవరించినట్లు ఆయన తెలిపారు.

# వీల్ చైర్ బహుకరణ

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :అంతర్జాతీయ వీల్‌చైర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీనగర్ డివిజన్, వి.వి. గిరి నగర్‌లో వీల్‌చైర్ పంపిణీ సేవా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని మాజీ కార్పొరేటర్ టి.శై లజా గోపాల్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర దివ్యాంగుల సెల్ కన్వీనర్ నాగేశ్వర్ రావు మాజీ కార్పొరేటర్ టి. సైలజా గోపాల్ కలిసి సీనియర్ డివిజన్ మహిళా నాయకురాలు అయిన సువర్ణ భర్త రమేష్ కి వీల్‌చైర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నవీన్, సాయి చంద్, శ్రీకాంత్, వి.ఎస్.టి రాజు, దామోదర్, వాణి శాస్త్రి, సురేష్, నవీన్, నర్సింగ్, లక్ష్మీనారాయణ, నర్సింహ మరియు మహిళా కార్యకర్తలు విజయలక్ష్మి గారు, కుసుమలత గారు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కాచం రాముని ఆలయ చైర్మన్‌గా నియమించడం శుభపరిణామం -టిడిపి నాయకులు వల్లారపు శ్రీనివాస్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఇటీవలే నామాలగుండు వీరాంజనేయ స్వామి ఆలయం చైర్మన్‌గా నియమితులైన కాచం రాముని తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ కుమార్ ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్ల బృందం ఘనంగా సన్మానించింది. నామాలగుండు వీరాంజనేయ స్వామి ఆలయం ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో వల్లారపు శ్రీనివాస్ చైర్మన్ కాచం రాముని శాలువా పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వల్లారపు శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో ఒక చిన్న గుడిగా ఉన్న ఈ ఆలయాన్ని 2012 నుండి 2014 వరకు ఎంతో శ్రమించి 48 ఫీట్ల ఆంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్టించి ఈ ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టడమే కాకుండా మన ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీతాఫలమండి డివిజన్ అధ్యక్షుడు జి.వి. కృష్ణ, బౌద్ధనగర అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకులు పరిటాల విజయ్ కుమార్, జగదీష్ గౌడ్, నాయుడు, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మురికి కూపం నుంచి స్వచ్ఛమైన చెరువుగా కుడి కుంట చెరువు

## నేటి నుంచి ప్రజలకు అందుబాటులోకి : ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 64 చెరువులను సుందరీకరిస్తున్నామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.ఆదివారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదు బండ కుడి కుంట చెరువును Sahe NGO సంస్థ చైర్మన్ కల్పన రమేష్ ఆధ్వర్యంలో ఇన్ఫోసిస్ ఐటీ సంస్థ సౌజన్యంతో చేపడుతున్న చెరువు సుందరీకరణ పనులు పూర్తయిన సందర్భంగా స్థానికులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సాహే ఎన్‌జీఓ కల్పన రమేష్ ఆధ్వర్యంలో, ఇన్ఫోసిస్ ఐటీ సంస్థ సహకారంతో కుడి కుంట చెరువు పునరుద్ధరణ పనులు పూర్తయ్యాయని నేటి నుంచి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.ఎన్నో సంవత్సరాలుగా మురికి కూపంలా మారిన ఈ చెరువును శాశ్వత పరిష్కారం దిశగా అభివృద్ధి చేసి, ప్రజలకు ఉపయోగపడే స్వచ్ఛమైన నీటి వనరు గా మార్చడం జరిగిందని అన్నారు. చెరువు పరిసర ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని చెరువు కట్టపై వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వాకింగ్ ట్రాక్ కాలనీ వాసులకు, ముఖ్యంగా వృద్ధులకు, మహిళలకు చిన్న పిల్లలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.అదేవిధంగా చెరువు పరిసర ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణలో భాగంగా పండ్ల మొక్కలు, ఔషధ గుణాలు కలిగిన మొక్కలు ఇతర ఉపయోగకరమైన మొక్కలను నాటడం జరిగిందని , మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు




మారబోయిన రాజు యాదవ్, మాధవరావు, ప్రసాద్, మల్లేష్ యాదవ్, కోడిచెర్ల రాములు, మల్లేష్, పవన్, మహేష్ తదితరులు, కార్యకర్తలు, మహిళలు మరియు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ షిరిడి సాయి బాబా ఆలయ ఆవరణలో కల్యాణ మండపం ప్రారంభం





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : వినాయక్ నగర్ డివిజన్ సమతానగర్ శ్రీ షిరిడి సాయి బాబా ఆలయం ఆవరణలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కల్యాణ మండపం గ్రౌండ్ ఫ్లోర్ ప్రారంభోత్సవ కార్య క్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వినాయక్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి గౌరవ అతిథిగా హాజరై, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పలువురు దాతల సహాకారంతో ఆలయ కమిటీ ఆధ్వ ర్యంలో ఇక్కడ మూడు అంతస్థుల కల్యాణ మండపం చేపట్టాలని ఆలయ కమిటీ నిర్ణయించడం అభినందనీయమన్నారు. ఇందులో భాగంగా శరవేగంగా గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణం పూర్తి చేసుకుని నేడు ప్రారంభోత్స వం జరుపుకుని, ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావటం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు ఎల్ల వేళలా తన వంతు సహాయ సహాకారాలు అందజేస్తానని మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి భక్తులు, దాతలు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షుడు వి.రామారావు, కోశాధికారి ఆర్.సుధాకర్, కార్యదర్శి వి.దామోదర్ రావు, బాబా ఆలయ కమిటీ సభ్యులు, దాతలతో పాటుగా, బీజేపీ నాయకులు ఓం ప్రకాష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీపై సీపీఎం ఆగ్రహం - డబ్బులు ఇస్తేనే చెత్త తీస్తారా?

### ఐలాపురం రాజశేఖర్

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సైబరాబాద్ మున్సిపల్ కమిషనరేట్ పరిధిలో కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని జీహెచ్ఎంసీ చెత్త సేకరణ వ్యవహారం ఉద్రిక్తతకు దారితీసింది. ఇంటింటి చెత్త సేకరణ పేరుతో ప్రతి ఇంటి నుంచి రూ.150 వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.

**జీహెచ్ఎంసీపై సీపీఎం ఆగ్రహం -- "డబ్బులు ఇత్తేనే చెత్త తీస్తారా?"**

బాలానగర్ మండలం దిల్‌కుష్ నగర్‌లో నిర్వహించిన ఈ నిరసనలో సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీహెచ్ఎంసీ అధికారులు చెత్త సేకరణ విషయంలో సామాన్య ప్రజలపై అనవసర ఒత్తిడి తీసుకొస్తున్నారని మండిపడ్డారు. ప్రతి సంవత్సరం ప్రాపర్టీ టాక్స్ వసూలు చేస్తూనే, చెత్త సేకరణ కోసం మరోసారి ప్రతి ఇంటి నుంచి రూ.150 వసూలు చేయడం అన్యాయమని ఆయన అన్నారు. డబ్బులు ఇవ్వకపోతే చెత్త తీసుకుపోమని చెప్పడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. 430 కుటుంబాల ఇబ్బందులు దిల్‌కుష్ నగర్‌లో సుమారు 430 కుటుంబాలు నివసిస్తున్నాయని, అయితే ఆ ప్రాంతంలో చెత్త పడేయడానికి సరైన డస్ట్‌బిన్లు కూడా లేవని తెలిపారు. బయట చెత్త వేయడానికి సదుపాయం లేకపోవడంతో ప్రజలు ఇళ్ల వద్దే చెత్త నిల్వ చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. "కార్మికులకు జీతాలు ఇవ్వాలి -- ప్రజలపై భారం మోపొద్దు"




ఇంటింటికి వెళ్లి చెత్త సేకరిస్తున్న కార్మికులకు జీహెచ్ఎంసీ సరైన జీతాలు ఇవ్వకుండా, ప్రజల నుంచి వసూలు చేసుకోవాలని చెప్పడం పేద ప్రజలను దోచుకోవడమేనని రాజశేఖర్ విమర్శించారు. గ్రేటర్ హైదరాబాద్ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజల సహకారం అవసరమే కానీ, అది పేరుతో డబ్బులు వసూలు చేయడం సరికాదని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ విధానాన్ని నిలిపివేసి, చెత్త సేకరణ కార్మికులకు జీహెచ్ఎంసీ నుంచే జీతాలు చెల్లించాలని, ప్రతి కాలనీలో డస్ట్‌బిన్లు ఏర్పాటు చేసి రెగ్యులర్‌గా శుభ్రపరిచే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యురాలు ఏ. విజయ, నవ్య, సువర్ణ, ఎల్లమ్మ, కళ్యాణి, కరుణ, మాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ ఘటనతో కూకట్‌పల్లి ప్రాంతంలో చెత్త సేకరణ అంశం మళ్లీ చర్చనీయాంశంగా మారింది. ప్రజల సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

# కాలనీ సమస్యలపై వినతిపత్రం



కొంపల్లి మేజర్ న్యూస్ : అస్మత్‌పేట్ 264వ డివిజన్ పరిధిలోని లైన్స్ టౌన్ కాలనీ శ్రీహరి హై స్కూల్ లైన్ ప్రాంత వాసులు ఆదివారం తమ సమస్యలను ఓల్డ్ బోయిన్పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ కి వినతిపత్రం ద్వారా వివరించారు. కాలనీలో డ్రైనేజ్ సమస్య, సీసీ రోడ్ అవసరం, స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు, కొత్త ఎలక్ట్రికల్ పోల్స్ ఏర్పాటు, సీసీ కెమెరాల స్థాపన వంటి సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. తమ ప్రాంతంలో మౌలిక వసతులు లేమి కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వివరించారు. సానుకూలంగా స్పందించిన ముద్దం నరసింహ యాదవ్ కాలనీ వాసుల సమస్యలను శ్రద్ధగా విని, త్వరలోనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు నరేష్, వరలక్ష్మి, జేమ్స్, ప్రవీణ్, మేరీ, కిరణ్, లావణ్య, స్వప్న, పద్మ, మల్లేష్, శివ, అజయ్, అపార్ట్‌మెంట్ నివాసులు బుర్రి యాదగిరి, శ్యాంసుందర్, మక్కల మహేష్, మోహన్, గణేష్, శ్రీనివాస్ గౌడ్, శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి ఎల్లవేళలా సహాకరిస్తా

### శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ పూజలో మేకల రాము యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఆలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలు అని వీటి అభివృద్ధికి ఎల్లవేళలా తన వంతు సహాయ సహాకారం ఉంటుందని బీఆర్ఎస్ సీనియర్ నేత మేకల రాము యాదవ్ అన్నారు. గౌతం నగర్ డివిజన్ పరిధిలోని ఈస్ట్ ఇందిరా నెహ్రూనగర్ లో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు అంగరంగ వైభ వంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు ఆదివారం ఆయన స్థానిక బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదం , అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ప్రత్యేక పూజకు హాజరైన ఆయనను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూలమాల, శాలువాతో ఘనం గా స్వాగతించారు. ఈ సందర్భంగా మేకల రాముయాదవ్ మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలను భక్తి శ్రద్ధలతో ఇంత ఘనంగా నిర్వహించడం, ఈ కార్యక్రమానికి తనను ఆహ్వానించి సత్క రించినందుకు ఆలయ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు, హాజరైన భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# పద్మశాలీలు అన్ని రంగాలలో ముందుండాలి

- రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజంలో గుర్తింపు
- పశ్చిమ మహారాష్ట్ర పద్మశాలి సంఘం సమావేశంలో వెల్లడి
- మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ పరికిపండ్ల నరహరి
- సమావేశానికి హాజరైన సోలాపూర్ మేయర్ వినాయక్ దాదా కంద్యాల్
- సీనియర్ ఐఏఎస్ పరికిపండు నరహరిని ఘనంగా సత్కరించిన నేతలు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పద్మశాలిలో అన్ని రంగాలలో రాణించినప్పుడే సమాజంలో గుర్తింపు ఉంటుందని మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ పరికిపండ్ల నరహరి అన్నారు. సోలాపూర్ లో పశ్చిమ మహారాష్ట్ర పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాలలో రాణిస్తున్న పద్మశాలీలు రాజకీయ రగంలో కూడా రాణిస్తే సమాజంలో గుర్తింపు ఉంటుందన్నారు. సోలాపూర్ మేయర్ వినాయక్ దాదా కంద్యాల్ మాట్లాడుతూ మహారాష్ట్ర ప్రాంతంలో సోలాపూర్ అంటే పద్మశాలిలకు పెట్టింది పేరు అని రాజకీయంగా సైతం ఇక్కడ రాణిస్తున్నారని గుర్తు చేశారు. అనంతరం మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ పరికిపండు నరహరి కి ఘనంగా పద్మశాలి సంఘం నేతలు సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, పద్మశాలి సంఘం నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# మెక్‌డోవెల్స్ సోడా ఆధ్వర్యంలో వినూత్న హోలీ వేడుకలు

అమీర్ పేట,మేజర్ న్యూస్:హౌస్ ఆఫ్ మెక్‌డోవెల్స్ సోడా ఫస్ట్ విత్ ఫ్రెండ్స్ ప్రచారంలో భాగంగా పబ్లిసిస్ గ్రూప్ ఇండియా వారి టీమ్ స్పిరిట్ సహకారంతో యారి జామ్: హోలీ ఆన్ వీల్స్ పేరుతో సరికొత్త వేడుకను నిర్వహించింది. ఈ విషయమై సంస్థ హెడ్ ఆనందిత దత్తా మాట్లాడుతూ గతంలో ఎన్నడూ చూడని రీతిలో, స్నేహం అనే కోణం నుంచి హోలీని సరికొత్తగా ఆవిష్కరించేందుకు ప్రముఖ హాస్యనటులు తన్మయ్ భట్, ఆదిత్య కులశ్రేష్ఠ (కుల్లూ)తో పాటు క్రియేటర్స్ అనుజ్ గుప్తా, ఐశ్వర్య మోహన్‌రాజ్‌లు ఒకచోట చేరి సందడి చేశారన్నారు. ఈ విశిష్ట యాక్టివేషన్‌లో భాగంగా, హై-పర్ఫార్మెన్స్ కార్లు, రంగుల సందడి మధ్య జరిగిన హై-ఆక్టేన్ గేమ్ అందరినీ ఆకట్టుకున్నాయన్నారు. యువ భారతదేశంలో స్నేహాన్ని ఒక సాంస్కృతిక శక్తిగా చూస్తామని, అందుకే సంప్రదాయ వేడుకలకు భిన్నంగా స్నేహితులు ఎప్పటికీ మర్చిపోలేని ఒక ఉన్నతమైన, సమకాలీన అనుభూతిని అందించడమే తమ ఆశయమని పేర్కొన్నారు. శాచీ అండ్ శాచీ ఆఫీసర్ కార్తిక్ స్మెటాచెక్ మాట్లాడుతూ వినోదం, అద్భుత దృశ్యాల మిశ్రమంతో కూడిన ఈ వినూత్న హోలీ పార్టీ స్నేహితుల మధ్య సరికొత్త ఉత్సాహాన్ని నింపిందని తెలిపారు.

## విజయవంతంగా ముగిసిన మెకానికల్ బాజా సే ఇండియా 2026 ఫైనల్ రేసింగ్ బగ్గీల పోటీలు







హైదరాబాద్, మేజర్ న్యూస్ : హైదరాబాద్, నర్సాపూర్ లోని బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బీవీఆర్ఐటీ), ఇంజనీరింగ్ కళాశాలలో నాలుగు రోజులుగా జరిగిన "ఎం బాజా సే ఇండియా 2026బగ్గీల పోటీలు" నేడు విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మెదక్ జిల్లా అడిషనల్ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ శ్రీ సి.ఎస్. మహేందర్ హాజరైనారు. ఈ సందర్భంగా శ్రీ సి.ఎస్. మహేందర్ మాట్లాడుతూ బాజా సే ఇండియా పోటీలలో పాల్గొంటున్న టీమ్స్ కి అభినందనలు తెలియచేశారు. విద్యార్థులు సంతోషముగా క్రేడా స్ఫూర్తి ప్రదర్శించాలని చెప్పారు. అనంతరం పోటీలను పచ్చ జెండా ఊపి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ శ్రీ ఆదిత్య విస్సం జాయింట్ సెక్రటరీ శ్రీ సాయి సుమంత్ పాల్గొన్నారు. శ్రీ ఆదిత్య విస్సం మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో ఇటువంటి పోటీలు నిర్వహించడం ప్రథమమని అటువంటి పోటీలు 2024, 2025, 2026 వరుసగా మూడు సార్లు నిర్వహించబడిన ఘనత తమ ఇంజనీరింగ్ కాలేజీకి చెందుతుందని చెప్పారు. పోటీలలో పాల్గొంటున్న విద్యార్థులకు అల్ ది బెస్ట్ చెప్పటం జరిగింది.

బహుమతుల ప్రధాన కార్యక్రమంలో ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే ప్రధాన ఉపన్యాసంలో మాట్లాడుతూ తమ కళాశాలలో జాతీయ స్థాయి పోటీలు బాజా పోటీలు నిర్వహించటం ఇది మూడోసారి అని మా శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చెర్మన్ శ్రీ కె వి విష్ణురాజు గారి దూరదృష్టి కోర్ ఇంజనీరింగ్ యొక్క ప్రాధాన్యతను తెలిపేందుకు ఉద్యోగ అవకాశాలు విద్యార్థులకు పుష్కలంగా వచ్చేందుకు నిరంతరం పరితపిస్తారని వారి ఆలోచన రూపమే నేటి ఈ భారీ ఖర్చుతో కూడిన పోటీలు నిర్వహిస్తున్నామని తెలియపరిచారు. ఈ కార్యక్రమానికి అతిథిగా శ్రీ మహేష్ బాబు, మేనేజింగ్ డైరెక్టర్, ఒలెక్ట్రా , పాల్గొన్నారు, డాక్టర్ జి నాగరాజన్, ప్రెసిడెంట్ సే ఇండియా, శ్రీ షుహే కోయెన్, బి 2 బి అమ్మకాలు మరియు మార్కెటింగ్ సలహాదారుడు హెచ్ఐపిపి, మరియు విశిష్ట అతిధిగా శ్రీ శ్రవణ్ కుమార్, టెరిటరీ మేనేజర్ రిటైల్, భారత్ పెట్రోలియం పాల్గొన్నారు. శ్రీ మహేష్ బాబు మాట్లాడుతూ అన్ని టీమ్స్ కు అభినందనలు చెప్పారు ఈ పోటీలకు పైన చెప్పిన వారి సహాయం, తోడ్పాటు మరువలేమని వారి సహాయంతో ఈ కార్యక్రమాన్ని చాల చక్కగా నిర్వహించామని ముఖ్యంగా బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి చాలా అద్భుతమైన సహాయం తోడ్పాటు అందించిందని శ్రీ బాలరాజ్ సుబ్రమణియన్, బాజా సే ఇండియా చైర్మన్ ఆర్గనైజింగ్ కమిటీ, డాక్టర్ కె.సి.వోరా, బాజా సే ఇండియా సలహాదారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియపరిచారు. ఎం బాజా సే ఇండియా కన్వీనర్ శ్రీ అలీ సయ్యద్, జాయింట్ కన్వీనర్ డాక్టర్ వేముల మురళికృష్ణ, ప్రొఫెసర్ అఫ్ మెకానికల్ ఇంజనీరింగ్ బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నర్సాపూర్ డాక్టర్ వేముల మురళికృష్ణ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి దేశ వ్యాప్తంగా 11 రాష్టాల నుండి 1500 వందల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారని తెలియపరిచారు. మొత్తం 51 బగ్గీలు రెజిస్టర్ చేసుకోగా చివరి పోటీ సమయానికి 32 బగ్గీలు మాత్రమే అర్హత సాధించాయని తెలియపరిచారు. మహారాష్ట్ర నుండి 13 టీమ్స్, తమిళనాడు నుండి 9 టీమ్స్, ఆంధ్రప్రదేశ్ నుండి 4 టీమ్స్, కర్ణాటక నుండి 4 టీమ్స్, కేరళ నుండి 4 టీమ్స్, తెలంగాణ నుండి 4 టీమ్స్, ఝార్ఖండ్ నుండి 2 టీమ్స్, మధ్యప్రదేశ్ నుండి 2 టీమ్స్, ఢిల్లీ, హరియాణా, పంజాబ్ నుండి ఒక్కొక్క టీమ్స్ పాల్గొన్నాయని తెలియపరిచారు. **ఈ ఉత్కంఠ పోటీలలో విజేతలు:** మొదటి బహుమతి : డాక్టర్ విశ్వనాథ్ కరద్ వీ×ు వరల్డ్ పీస్ యూనివర్శిటీ, పూణె, బహుమతి నగదు రూ.1,50,000/- రెండవ బహుమతి: ఖూజు సాంకేతిక విశ్వవిద్యాలయం, కర్ణాటక, బహుమతి నగదు రూ.1,00,000/-మూడవ బహుమతి: డివై పాటిల్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, కొల్హాపూర్, బహుమతి నగదు రూ.75,000/-వాహన స్థిరత్వానికి రెండవ బహుమతి ఆంధ్రప్రదేశ్‌లోని భీమవరంలోని శ్రీ విష్ణు ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్‌కు దక్కింది. బహుమతి నగదు రూ.20,000/ వాహన తయారీ ఎక్సలెన్స్ అవార్డు మొదటి బహుమతి ఆంధ్రప్రదేశ్‌లోని భీమవరంలోని శ్రీ విష్ణు ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్‌కు దక్కింది. బహుమతి నగదు రూ.40,000/ వెహికల్ కంప్యూటర్ ఎయిడెడ్ ఇంజనీరింగ్ అవార్డు మొదటి బహుమతి ఆంధ్రప్రదేశ్‌లోని భీమవరంలోని శ్రీ విష్ణు ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్‌కు దక్కింది. బహుమతి నగదు రూ.30,000 బి వి రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి డాక్టర్ ముత్తు లాగు బాజా సే ఇండియా 2026 ద్రోణాచార్య అవార్డు గ్రహీత గా ఎంపికయ్యారు. శ్రీ మనోనీత్ సింగ్, అడ్వైసర్ అఫ్ విష్ణు మోటార్ స్పోర్ట్స్, శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ డ్ స్టాటిక్ అండ్ డైనమిక్ ఈవెంట్ కోఆర్డినేటర్స్ డాక్టర్ కె రాయుడు, డాక్టర్ జష్త్ర.మధుబాబు, డాక్టర్ డి వి రాజు మెకానికల్ ప్రొఫెసర్ అఫ్ ది ఈవెంట్ ఆర్గనైజర్, డాక్టర్ వరుణ్ హెడ్ మెకానికల్ ఇంజనీరింగ్ అఫ్ బివిఆర్ఐటి పాల్గొన్నారు ఈ కార్యక్రమాల్లో బివి రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ దూబే, డైరెక్టర్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్, శ్రీ బాలాజ్ సుబ్రమణ్యం, చెర్మన్, ఆర్గనైజింగ్ కమిటీ, డాక్టర్ కె.సి.వోరా, బాజా సే ఇండియా సలహాదారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### పోతురాజు విగ్రహాన్ని తొలగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

కందుకూరు, మేజర్ న్యూస్ (మార్చి 01): లింగ స్వరూపుడుగా కొలిచే పోతురాజు విగ్రహాన్ని తొలగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. మండలంలోని బైరాగిగూడ గ్రామపంచాయతీలో కొంతమంది దుష్టశక్తులు గ్రామంలో నెలకొన్న పోతురాజు విగ్రహాన్ని జెసిపితో తొలగించారని గత 50 సంవత్సరాలు నుండి బోనాలు, పూజలు అందుకుంటున్న లింగన్న విగ్రహాన్ని తొలగించడం బాధాకరమని గ్రామస్తులు ఆవేదన చెందారు ఇట్టి దుస్థితికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## మాదిగ అమర వీరులకు ఘన నివాళి

ఆమనగల్లు మేజర్ న్యూస్ (మార్చ్ 01)ఎస్ సి వర్గీకరణ పోరాటంలో అమరులైన మాదిగ అమర వీరులకు ఆదివారం ఆమనగల్లులో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వర్గీకరణ పోరాటంలో అసువులు బాసిన సురేంద్ర, దామోదర్, మహేష్, భారతి ల చిత్రపటాలకు జోహార్లు అర్పించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు శ్రీశైలం మాట్లాడుతూ వారి ప్రాణ త్యాగం ఫలితం గానే వర్గీకరణ సాధ్యమైందని వివరించారు. మాదిగ జాతి జీవించి ఉన్నంత వరకు వర్గీకరణ కోసం అమరులైన వారి త్యాగాన్ని మరువలేమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి మంద రాకేష్ మాదిగ, ఉపాధ్యక్షుడు వసుపుల శ్రీరాములు మాదిగ, సోషల్ మీడియా కన్వీనర్ జంతుక విజయ్ కుమార్ మాదిగ, లక్ష్మణ్ సామ్సన్, జంతుక శ్రీశైలం, అధ్యక్షుడు చెక్క రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మల్లెపోగు మల్లేష్, పులి కంటి మైసయ్య, వసుపుల సాయిలు, తదితరులు పాల్గొన్నారు.



రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఖైరతాబాద్ నియోజకవర్గంలోని వెంకటేశ్వర నగర్ డివిజన్లో గల క్రిసెంట్ హై స్కూల్ దగ్గర, రోడ్ నెంబర్ 10 బంజరాహిల్స్ లో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న పి విజయ రెడ్డి. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. **మేజర్ న్యూస్/జూబ్లీహిల్స్**

# ధర్మవాణి కార్యక్రమం హర్షనీయం

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖలో అర్చకులు, ఉద్యోగులు, ఇతర సిబ్బంది సమస్యల పరిష్కారార్థం ప్రతి సోమవారం డైరెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న "ధర్మవాణి" కార్యక్రమం పట్ల దేవాదాయ శాఖ జేఏసి హర్షం వ్యక్తం చేసింది. ఎండోమెంట్స్ డైరెక్టర్ హనుమంతరావు చేపట్టిన ఈ కార్యక్రమం దేవాదాయ శాఖ చరిత్రలో కని వినీ ఎరుగని విశిష్టమైన, సానుకూలమైన , ధార్మిక పరమైన అడుగుగా అభివర్ణించింది. ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమం ద్వారా అర్చకులు , ఉద్యోగుల సమస్యలకు తక్షణ పరిష్కారం లేదా గరిష్టంగా వారం రోజుల్లో పరిష్కారం కల్పించనున్నట్లు ప్రకటించడం అభినందనీయం అన్నారు. ప్రధాన కార్యాలయం, డీసీ, ఏసీ, ఈఓ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న అంశాలను కూడా సమీక్షించి పరిష్కరించనున్నట్లు హామీ ఇవ్వడం విశేషంగా అభివర్ణించారు. ఇతర రాష్ట్రాలలో కూడా ఇలాంటి కార్యక్రమం లేనివిధంగా, దేవాదాయ శాఖలో ధార్మిక బాధ్యతతో ముందడుగు వేసిన కమిషనర్ హనుమంతరావు కు దేవాదాయ శాఖ జేఏసీ తరఫున కృతజ్ఞతలు తెలుపుతూ, అర్చకుల ఆశీస్సులు అందజేస్తున్నామనీ అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అర్చకుల సమస్యలు సత్వర పరిష్కారం పొందుతాయని, శాఖలో పారదర్శకత మరియు సమర్థత పెరుగుతుందని జేఏసీ ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ ధర్మవాణి కార్యక్రమాన్ని జేఏసీ సంపూర్ణంగా సమర్థిస్తూ, శాఖలోని ప్రతి అర్చకుడు మరియు ఉద్యోగి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ, కన్వీనర్ పరాశరం రవీంద్రాచార్యులు,వర్కింగ్ ప్రెసిడెంట్ అగ్నిహోత్ర చంద్రశేఖర్ శర్మ, ఉద్యోగ సంఘం అధ్యక్షులుకాండూరి కృష్ణమాచార్యులు, అర్చక సంఘం అధ్యక్షులు చింతపట్ల బద్రీనాథ్ చార్యులు, ఉపాధ్యక్షులు దిలీప్ జోషి, ప్రధాన కార్యదర్శి మాదారం యాదగిరి, గ్రేటర్ అధ్యక్షులు నాగరాజు శర్మ, నిజామాబాద్ జిల్లా అర్చకులు గణేష్ శర్మ , ధనుంజయ శర్మ, గణేష్ గడ్డ, జగదీష్ , బండారి జగపతి, సురేష్, గణేష్, చంద్రశేఖర్ గుమ్మడిదల, ఇతర జేఏసీ సభ్యులు

# 38 ఏళ్లుగా పట్నం రాజేందర్ రెడ్డి స్మారక క్రీడా పోటీలు విజయవంతంగా నిర్వహణ

**- పి.ఆర్.ఆర్.ఎం క్రీడా మైదానం అభివృద్ధికి హామీ - క్రికెట్ విజేతలకు రెండు లక్షల నగదు మొదటి బహుమతి ప్రధానం**





షాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 1) షాబాద్ మండల పరిధిలోని పి ఆర్ ఆర్ ఎం స్టేడియంలో పట్నం రాజేందర్ రెడ్డి స్మారక క్రీడా పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి షాబాద్ మాజీ జెడ్పిటిసి అవినాష్ రెడ్డి హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వారు సందర్భంగా మాట్లాడుతూ.. షాబాద్ మండలానికి ఇప్పటికే అంతర్జాతీయ స్థాయిలో పేరు వచ్చిందని అన్నారు. వివిధ అంతర్జాతీయ కంపెనీలు షాబాద్ మండలంలో నెలకొల్పడం మూలంగా మన కీర్తి ప్రతిష్టలు తారాస్థాయికి చేరాయని తెలిపారు. క్రీడలపరంగా మన కీర్తిని ప్రపంచ పటంలో ఉంచాలని క్రీడాకారులకు తెలిపారు. పట్నం రాజేందర్ రెడ్డి క్రీడా ప్రియుడని క్రికెట్ ఆడేవాడని అందుకనే ఆయన పేరు మీదుగా 38 సంవత్సరాలుగా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. అంతర్జాతీయ స్థాయిలో క్రీడా పోటీలను 30 సంవత్సరాల క్రితమే షాబాద్ లో నిర్వహించి అబ్దుల్ బేసీడ్ లాంటి క్రీడాకారులను షాబాద్ కు రప్పించామని తెలిపారు. అబ్దుల్ బాసీడ్ సచిన్ టెండూల్కర్ లాంటి క్రీడా దిగజాలను ఆదర్శంగా తీసుకొని క్రీడాకారులు ముందుకు వెళ్లాలని తెలిపారు. మండలంలోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు స్థానికంగా ఒక క్రీడా మైదానం ఉండాలని రాజేందర్ రెడ్డి స్మారక క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ మైదానాన్ని ప్రతి ఒక్కరూ పార్టీలకతీతంగా ఉపయోగించుకొని మంచి క్రీడాకారులుగా ఎదగాలని సూచించారు. గ్రామీణ స్థాయిలో యువకులు క్రీడలకు విద్యకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. క్రీడలకు ఎక్కువ ప్రాధాన్యమిస్తే యువతలో క్రమశిక్షణ పెరుగుతుందని అన్నారు. క్రికెట్లో మొదటి బహుమతి సాధించిన షాబాద్ జట్టుకు రెండు లక్షల నగదు తో పాటు షీల్డ్ ను అందజేశారు. రెండో బహుమతి పొందిన చేవెళ్ల జట్టుకు లక్ష రూపాయల నగదు షీల్డ్, వాలీబాల్ పోటీల్లో మొదటి బహుమతి సాధించిన మొయినాబాద్ జట్టుకు 50 వేల నగదు షీల్డ్, రెండో బహుమతి సాధించిన పి ఆర్ ఆర్ ఎం జట్టుకు 25000 షీల్డ్ ను వారు అందజేశారు.

రైతులు భూములు అమ్ముకోకండి..
కోడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి.

షాబాద్ మండలంలోని రైతులు ఎవరు భూములు అమ్ముకోవద్దని మన భూముల విలువ 100 రేట్లు పెరుగుతుందని బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి హాజరైన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి తెలిపారు. మండలంలో సీతారాంపూర్ చందన్ వెల్లి పరిసర ప్రాంతాల్లో అంతర్జాతీయ స్థాయి కంపెనీలు వస్తున్నాయని అందుకే మన భూములు అమ్ముకోవద్దని మన భూముల విలువ పెరుగుతుందన్నారు. స్థానికంగా క్రీడా మైదానం ఏర్పాటు చేసి క్రీడాకారులను 38 సంవత్సరాలుగా ప్రోత్సహిస్తున్నామని అన్నారు. స్థానికంగా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అవినాష్ రెడ్డి ఎల్లప్పుడు ముందుంటాడని తెలిపారు. ఆరు నెలల్లో పి ఆర్ ఆర్ ఎం క్రీడా మైదానాన్ని మరింత అభివృద్ధి చేసి క్రీడాకారులకు అందుబాటులో ఉండే విధంగా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అవినాష్ రెడ్డి, రాజేందర్ గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు శ్రీనివాస్ గౌడ్,నరసింహారెడ్డి, మర్రెడ్డి శేఖర్ రెడ్డి, నాయకులు నరసింహ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వెంకట్ యాదవ్, చాంద్ పాషా మహేష్ యాదవ్, పాండు, కృష్ణ గౌడ్, ముక్రం ఖాన్, ఇమ్రాన్ ప్రస్తుత సర్పంచులు మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు నాయకులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను పరిష్కార మేళలో ఫెడరేషన్ వినతి

**పెంచిన ఇంటి పన్ను తగ్గింపునకు జిహెచ్ఎంసి అధికారులకు వినతి పత్రం**

బాలాపూర్ మేజర్ న్యూస్ (మార్చి 01): జిహెచ్ఎంసి పరిధిలో మార్చి నెల అంతటా ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఆస్తి పన్ను పరిష్కార మేళ కార్యక్రమంలో భాగంగా, బడంగ్‌పేట్ 16వ సర్కిల్ కార్యాలయంలో ముఖ్యమైన వినతి పత్రాన్ని ఫెడరేషన్ ఆఫ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, పెంచిన ఇంటి పన్నును తగ్గించాలంటూ అధికారులకు వినతిపత్రం సమర్పించారు.

ఈ కార్యక్రమం సందర్భంగా బి ఎం సీ సర్కిల్ కార్యాలయంలో బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని మీర్ పేట్ , ప్రశాంతి హిల్స్ , జిల్లెలగూడ డివిజన్లకు సంబంధించిన ఆస్తులపై ఇటీవల పెంచిన ఇంటి పన్ను ప్రజలపై భారంగా మారిందని ఫెడరేషన్ నేతలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.వినతిపత్రం సమర్పణలో ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వంటేరు నర్సింహ్మా రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, శాంతమూర్తి, ట్రెజరర్ నాగేశ్వరరావు, జాయింట్ ట్రెజరర్ ప్రేమ్ చంద్రరెడ్డి, సభ్యులు హైందవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రజల ఆర్థిక స్థితిని దృష్టిలో ఉంచుకొని పన్ను పెంపును పునఃసమీక్షించి, న్యాయమైన తగ్గింపు చేయాలని వారు కోరారు.ఈ సందర్భంగా అధికారులు స్పందిస్తూ, అందిన వినతులను పరిశీలించి సంబంధిత స్థాయిలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలకు దగ్గరగా పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఈ ఆస్తి పన్ను పరిష్కార మేళను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఫెడరేషన్ నేతలు పిలుపునిచ్చారు.

## మాలల సమితి కాలమాని ఆవిష్కరణ ..



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ మాలల సమితి నూతన క్యాలెండర్‌ను ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నేతలు ఆవిష్కరించారు. ఆదివారం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మల్లేష్ , ముఖ్య సలహాదారులు వెడ్డేటి రవీందర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. టిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు బరిగేల వెంకటస్వామి, రైట్ ప్రొటెక్షన్ సొసైటీ అధ్యక్షుడు రాజు వస్తాదు, రాష్ట్ర నాయకులు బిట్ల శ్రీనివాస్, మన్నెం వీరాస్వామి,విజయ్, అనిల్, డివిజన్ అధ్యక్షులు శ్యామ్, రాహుల్, రవి, రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## పరామర్శ!

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఃచిక్కడపల్లి బాపునగర్‌లోని నివాస గృహంలో అగ్నిప్రమాదం జరిగింది. బాధితులను బీజేపీ నేత ఏ.వినయ్‌కుమార్ పరామర్శించారు. ఇంట్లోని ఫ్రిడ్జిలోమంటలు అంటుకోవడంతో గృహంలో అగ్నిప్రమాదం సంభవించింది. అగ్నిమాపక సిబ్బంది వెంటనే వచ్చి ప్రమాదాన్ని నివారించింది. ఇంట్లో ఉన్న వృద్ధురాలు రమాదేవిని పరామర్శించారు వినయ్‌కుమార్.ప్రాణనష్టం జరగలేదని, స్వల్ప ఆస్తి నష్టం సంభవించిందని ఆయన తెలిపారు. వి.నవీన్‌కుమార్, ఆనంద్‌రావు, జ్ఞానేశ్వర్ బీజేపీనేతలతో పాటు స్థానికులు శ్రీనివాస్, దయానంద్, హరి ,నర్సింగ్, కరుణలు పాల్గొన్నారు.



# సొంతింటి కలతో సంతోషం

**★ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న షేక్ జహంగీర్**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 01): కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో తమ సొంతింటి కల నెరవేరడంతో శ్రీరామ కాలనీ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని జల్ పల్లి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ అన్నారు. జిహెచ్ఎంసి జల్ పల్లి సర్కిల్ పరిధి శ్రీరామ కాలనీలో ఇందిరమ్మ ఇంటి నూతన గృహప్రవేశానికి ఆదివారం షేక్ జహంగీర్, మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ ముఖ్య అతిథులుగా హాజరై ఇందిరమ్మ నూతన గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అర్హులైన పేదలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను అందిస్తుందని అన్నారు. నిరుపేదల సొంతింటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవీన్ గౌడ్, బాబు, బాలాజీ, మల్లు, లోకేష్, సక్కరం తదితరులు పాల్గొన్నారు.

## మాచనపల్లి గ్రామంలో ఐదు బర్రెలు, ఒక మగ దూడ దొంగతనం



షాబాద్ మండల పరిధిలోని మాచనపల్లి గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకున్న పశువుల దొంగతనం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. గ్రామానికి చెందిన రైతు గొల్ల సత్యయ్య తండ్రి చంద్రయ్యకు చెందిన ఐదు బర్రెలు, ఒక మగ దూడను గుర్తు తెలియని దొంగలు కొట్టుకుపోయినట్లు సమాచారం. రైతు సత్యయ్య తెలిపిన వివరాల ప్రకారం... శుక్రవారం రాత్రి పశువులను పొలం వద్ద కట్టివేసి నిద్రకు ఉపక్రమించగా, ఉదయం లేవగానే బర్రెలు కనిపించకపోవడంతో దొంగతనం జరిగినట్టు తెలిసింది. వెంటనే గ్రామస్తులకు సమాచారం ఇచ్చి చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. ఈ ఘటనతో గ్రామ ప్రజల్లో భయం నెలకొంది. ఇటీవల సమీప గ్రామాల్లో కూడ పశువుల దొంగతనాలు పెరుగుతున్న నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. రైతు కుటుంబం జీవనాధారమైన పశువులు పోవడంతో తీవ్ర ఆందోళనకు గురైంది. పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం. ఎవరికైనా ఈ బర్రెలు లేదా మగ దూడ గురించి సమాచారం ఉంటే వెంటనే ఈ ఫోన్ నంబర్ 6281947129 కు సమాచారం అందించగలరు.

# విజేతలకు అభినందనలు

**- కొమరబండ మాజీ సర్పంచ్ ఏశాల చంద్రశేఖర్ - ఆవంచ దేవేందర్ రెడ్డి..**



షాబాద్, మేజర్ న్యూస్(మార్చి 01): గ్రామానికి గుర్తింపు దిశగా క్రీడా పోటీల్లో రాణించారని కొమరబండ మాజీ సర్పంచ్ ఏశాల చంద్రశేఖర్, ఆవంచ దేవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో గత వారం రోజులపాటు నుండి నిర్వహిస్తున్న పట్నం రాజేందర్ రెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ గ్రామానికి చెందిన క్రీడాకారులు విజేతలుగా నిలిచి మొదటి బహుమతి సాధించి గ్రామానికి మరింత వన్నెతెచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... అలుపెరుగకుండా ప్రతినిత్యం క్రికెట్ పై దృష్టి సారించి విజయాలు సాధించే దిశగా ఎదిగారు అని అన్నారు. ఇలాంటి విజయాలు మరెన్నో సాధించాలని కోరుతూ ఎప్పటికీ వారిని వెన్ను తట్టి నడిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజేతల తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.